DATE: 19-07-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 సంచిక(Issue) : 95

పేజీలు - 08 వెల: రూ 5/-

prajamantalu.com

మంగళవారం 19 జూలై, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చండి వీసీని ఆదేశించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి 5లో



గోదావరికి క్రమంగా వరద తగ్గుముఖం తేరుకుంటున్న పలు ప్రాంతాలు 5లో



# వాయిదాతో మొదలైన పార్లమెంట్ సమావేశాలు

- రాజ్యసభ నేటికి...లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా
- రాజ్యసభలో కొత్త సభ్యుల ప్రమాణం
- వివిధ అంశాలపై చర్చకు విపక్షల పట్టుతో సభ వాయిదా
- పార్లమెంట్ సమావేశాలు అతి ముఖ్యమైనవి
- సమావేశాల సందర్భంగా మీడియాతో ప్రధాని మోడీ

2లో

## పశ్చిమ బెంగాల్‌కు తాత్కాలిక గవర్నర్‌గా గణేశన్

### జగ్‌దీప్ ధన్‌కర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ,జూలై18: పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా జగ్‌దీప్ ధన్‌కర్ రాజీనామాను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ ప్రకటించింది. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీప్ ధన్‌కర్ను బీజేపీ ప్రకటించడంతో మిగతా 2లో..

# గెలుపు లాంచనమేనా?

## ముగిసిన రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్

### తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ

### ఓటేసిన అన్ని పార్టీల ఎంపిలు,ఎమ్మెల్యేలు

- వీల్‌చైర్‌లో వచ్చి ఓటేసిన మాజీ ప్రధాని మన్మోహన్
- ఓటేసిన కేంద్రమంత్రులు సోనియా, రాహుల్
- అసెంబ్లీకి వెళ్లి ఓటేసిన సీఎం కేసీఆర్
- తెలంగాణ భవన్‌లో మాక్ పోలింగ్ నిర్వహణ
- పలు రాష్ట్రాల్లో ముర్ము కు మద్దతుగా క్రాస్ ఓటింగ్
- రాష్ట్రాల నుంచి నేడు బ్యాలెట్ బాక్సుల తరలింపు
- 21న కౌంటింగ్.. 25న కొత్త రాష్ట్రపతి ప్రమాణం
- ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ధన్‌ఖడ్ నామినేషన్
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా తదితరులు




న్యూఢిల్లీ,జూలై18: రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ముగిసింది. పార్లమెంట్‌లో ఎంపీలు, రాష్ట్రాల అసెంబ్లీల్లో ఎమ్మెల్యేలు ఓటేశారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థిగా ద్రౌపది ముర్ము, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి గా యశ్వంత్ సిన్హా పోటీ చేస్తున్నారు. ముర్ముకు అధికార బీజేపీతో పాటు ఎన్డీయే పక్షాలు మద్దతి చ్చాయి. ఎన్డీయేతర పార్టీలైన బిజూ జనతాదళ్, శివసేన, అకాలీదళ్ కూడా ముర్ముకు మద్దతు ప్రకటించాయి. దీనికి తోడు మిగతా 2లో..

## ఎమ్మెల్యే సీతక్క పొరపాటు

### యశ్వంత్‌కు బదులుగా ముర్ముకు ఓటు

హైదరాబాద్,జూలై18: కాంగ్రెస్ ఎమ్మెల్యే సీత అనుకోకుండా తన ఓటును రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు బదులుగా ముర్మకు వేశారు. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు ఓటు వేయబోయి పొరపాటున మొదటి ప్రాధాన్యతా ఓటును బీజేపీ అభ్యర్థి ద్రౌపది ముర్ముకు వేశారు. విపక్షాల మిగతా 5లో..

## మహిళా సమస్యలపై గవర్నర్ దృష్టి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రేఖాశర్మ హాజరు

### పలు సమస్యలపై చర్చించిన తమిళిసై

హైదరాబాద్,జూలై18: మహిళల సమస్యల పరిష్కారం కోసమే మహిళా దర్బార్ నిర్వహిస్తున్నానని గవర్నర్ తమిళిసై అన్నారు. జూలై 18వ తేదీ రాజ్ భవన్‌లో నిర్వహించిన 'మహిళా దర్బార్'లో ఆమె మాట్లాడారు. ఎవరితోనూ విబేధించి, ఎవరికీ వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని మహిళలు వినతిపత్రాలతో వస్తున్నారని చెప్పారు. ఇటీవల సీఎం కేసీఆర్ వరద ముంపు ప్రాంతాల పర్యటన సమయంలో మాట్లాడిన క్లౌడ్ బరెస్ట్ గురించి తనకు తెలియదని పేర్కొన్నారు. మహిళా దర్బార్‌లో మిగతా 2లో..



# రూపాలు మార్చారు... శాస్త్రోక్తంగా పూజల్లేవు

- గర్భాలయంలో పూజలు సక్రమంగా లేవు
- మీ కళ్లు తెరిపించడానికే భారీ వర్షాలు కరిపిస్తున్నా
- లష్కర్ బోనాల రంగంలో స్వర్ణలత ఆగ్రహం
- వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

హైదరాబాద్,జూలై18: ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో రంగం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఆలయంలో మిగతా 5లో..

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో అదుపుతప్పి బోల్తా
- కంటైనర్ లారీ కిందకు దూసుకెళ్లిన ఆటో
- ఐదుగురు అక్కడికక్కడే మృతి



మద్నూర్: కామారెడ్డి జిల్లాలో సోమవారం మద్నూర్ మండలం మేనూరులోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్నూర్ నుంచి బిచ్కుంద వైపు రాంగ్‌రూట్‌లో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడి కంటైనర్ లారీ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను మేనూరుకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి కృష్ణ(18), షేక్ అశ్వాక్(36) బోధన్ మహాజన్(48)లుగా పోలీసులు గుర్తించారు. కంటైనర్ లారీ డ్రైవర్, క్లీనర్‌కు గాయాలయ్యాయి. ప్రమాదంలో ట్విస్ట్ వెలుగుచూసింది. అయితే ప్రమాదానికి గురైన ఆటో అంతకుముందే చోరీకి గురైనట్లు రుద్రూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే ఆటోను ఎత్తుకెళ్లిన దొంగలు ఈ ప్రమాదంలో మృతి చెందారా అని అనుమానాలు వ్యక్తం మిగతా 2లో..



# కలవరపెడుతుంది

## దేశంలో మంకీపాక్స్ రెండో కేసు నమోదు

### అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం

### విదేశీ ప్రయాణికులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి

దిల్లీ: ప్రపంచ దేశాలను కలవరపెడుతున్న మంకీపాక్స్ కేసులు మన దేశంలోనూ విస్తరిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళలోని కన్నూరు జిల్లాలో తాజాగా రెండో కేసు వెలుగుచూసిన నేపథ్యంలో సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు మరింత కఠినంగా నిర్వహించాలని విమానాశ్రయాలు, ఓడరేవుల అధికారులకు ఆదేశించింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి విమానాశ్రయాలు, ఓడరేవుల ఆరోగ్య అధికారులు, ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్లు హాజరయ్యారని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలో మంకీపాక్స్ వ్యాప్తిని కట్టడి చేసేలా అంతర్జాతీయ ప్రయాణికులందరికీ కఠిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చూడాలని సూచించినట్లు పేర్కొంది. గత వారంలో యూఏఈ నుంచి వచ్చిన కేరళలోని కొల్లాంకు చెందిన వ్యక్తిలో తొలిసారి ఈ వైరస్‌ను గుర్తించిన మిగతా 5లో..

## ప్రజానాడి




# మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### నర్మదా నదిలో పడ్డ మహారాష్ట్ర బస్సు

### ఘటనలో 13 మంది ప్రయాణికులు మృతి

### సహాయక చర్యలు పర్యవేక్షించిన మంత్రి నరోత్తమ్

భోపాల్,జూలై18: మధ్యప్రదేశ్‌లో దారుణం జరిగింది. మహారాష్ట్రకు చెందిన ప్రభుత్వ బస్సు నర్మదా నదిలో పడింది. ఈ ఘటనలో 13 మంది ప్రయాణికులు మరణించారు. ధార్ వద్ద ఈ ఘటన జరిగింది. దుర్ఘటన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 15 మందిని రక్షించినట్లు మిగతా 5లో..



# రాష్ట్రంలో ఒక కేసు నమోదు కాలేదు

### వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండండి

### మంకీపాక్స్‌పై ఆందోళన వద్దన్న మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,జూలై18: మంకీపాక్స్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. వైద్యారోగ్యశాఖ అధికారులతో మంకీపాక్స్‌పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్క మంకీపాక్స్ కేసు నమోదుకాలేదని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు. ఫీవర్ ఆసుపత్రిని మంకీపాక్స్ నోడల్ కేంద్రంగా చేసినట్లు తెలిపారు. మిగతా 5లో..



# వాయిదాతో మొదలైన పార్లమెంట్ సమావేశాలు

- రాజ్యసభ నేటికి...లోక్‌సభ మధ్యాహ్నానికి వాయిదా
- రాజ్యసభలో కొత్త సభ్యుల ప్రమాణం
- వివిధ అంశాలపై చర్చకు విపక్షల పట్టుతో సభ వాయిదా
- పార్లమెంట్ సమావేశాలు అతి ముఖ్యమైనవి
- సమావేశాల సందర్భంగా మీడియాతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూలై18: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే వాయిదాలతో మొదలయ్యాయి. తొలిరోజు గందరగోళం మధ్య ఉబయసభలు వాయిదా పడ్డాయి. ఎగువసభ రాజ్యసభలో కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఎంపీల ఆందోళనల నడుమ రాజ్యసభ మంగళ వారానికి వాయిదా పడింది. ధరల పెరుగుదల, జీఎస్టీ రేట్ల పెంపుపై కాంగ్రెస్ పడింది. ఎంపీలు రాష్ట్రపతి ఎన్నికల్లో భాగస్వామ్యం అయ్యేలా మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. ధరల పెరుగుదలపై అటు లోక్‌సభలో కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. సిలిండర్, పెట్రో ఉత్పత్తుల ధరల పెంపుపై చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. పార్లమెంట్ ఆవరణలో రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ జరుగుతున్నందునా.. మధ్యాహ్నం రెండు గంటల వరకు లోక్‌సభను



ఎంపీల ఆందోళనల నడుమ.. రాజ్యసభ వాయిదా పడింది. దీంతో.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజే సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగింది. అంతకుముందు.. కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు ప్రమాణం చేశారు. వారు ప్రమాణం చేసి వెళ్లేలా రాజ్యసబ ఛైర్మన్ వెంకయ్యనాయుడు వారికి తగు సూచనలు చేశారు. ఎపికి చెందిన విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావులతో పాటు, రాజీవ్ శుక్లా, మీసా భారతి, ప్రఫుల్ పటేల్, హర్భజన్‌సింగ్, విజయేంద్రప్రసాద్ ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత.. ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతుండగా.. కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. విపక్షాల ఆందోళనతో రాజ్యసభ మంగళవారానికి వాయిదా పడింది. అగ్నిపథ్, జీఎస్టీ పన్నులపై విపక్షాలు చర్చకు పట్టుబట్టడంతో సభలో గందరగోళం నెలకొంది. రాజ్యసభ ఛైర్మన్ పోడియం ఎదుట విపక్ష ఎంపీలు నిరసనకు దిగారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష ఎంపీల నినాదాలు చేశారు. ప్రజాసమస్యలపై మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో అగ్నిపథ్‌పై చర్చకు విపక్షాల వాయిదా తీర్మానాలు ఇచ్చాయి. రూల్ 267 కింద సీపీఐ, కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీలు బినోయ్ విశ్వం, శక్తిసిన్హ్ గోహిల్ వాయిదా తీర్మానాలు ఇచ్చారు. అగ్నిపథ్ పథకంపై చర్చకు డిమాండ్ చేశారు. దీంతో.. కొందరు కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారని, అలాగే రాష్ట్రపతి ఎన్నికలోనూ ఓటేసేందుకు వీలుగా సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు వెంకయ్య ప్రకటించారు. సోమవారం సభ ప్రారంభమైన తర్వాత.. జపాన్ మాజీ ప్రధాని షింజో అబే, యూఏఈ మాజీ అధ్యక్షుడు షేక్ ఖలీఫాకు సభలో నివాళి అర్పించారు లోక్‌సభ కూడా ప్రారంభమైన కాసేపటికే వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు స్పీకర్ ఓం బిర్లా. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మొత్తం 32 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశాల్లోనే తెలంగాణ గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ బిల్లు ప్రస్తావనకు రానుంది. పార్లమెంట్ సమావేశాలు చాలా ముఖ్యమైనవన్న ప్రధాని మోడీ సభ్యులంతా చర్చల్లో పాల్గొనాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు అర్థవంతంగా జరుగుతాయని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. నేటి నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ సమావేశాలు చాలా ముఖ్యమైనవన్న ప్రధాని.. సభ్యులంతా చర్చల్లో పాల్గొనాలన్నారు. వచ్చే 25 ఏళ్ల భవిష్యత్‌ను నిర్మించుకోవాల్సిన సమయమిదని పేర్కొన్నారు.

సభ్యులందరూ ఉభయసభల్లో లోతైన చర్చలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. ఈ సమావేశా ల్లోనే కొత్త రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికవుతారని.. జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు.

సమావేశాలను దేశప్రయోజనాల కోసం ఉపయోగించుకుందామన్న మోదీ.. పార్లమెంట్‌లో చర్చలు, విమర్శలు అర్థవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇది ఆజాదీకా అమృత్ మహోత్సవ్ యుగమని అన్నారు. దేశంలో కొత్తశక్తిని పెంపొందించేందుకు.. పార్లమెంటు సభ్యులు మాధ్యమంగా మారాలని పిలుపిచ్చారు. ఈ సెషన్‌ను దేశ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందామన్నారు. పార్లమెంటులో చర్చలు జరగాలని.. విషయాలను లోతుగా విశ్లేషించాలని మోదీ అన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

అవుతున్నాయి. ఈ దిశగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం



చేశారు.ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం ప్రకటించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

## మహిళా సమస్యలపై గవర్నర్ దృష్టి

మొదటిపేజీ తరువాయి..

జాతీయ మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖ శర్మ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, వారు స్పందించకపోతే రాష్ట్ర మహిళ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. అక్కడ కూడా పరిష్కారం కాకపోతే కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళా దర్బార్ కు వచ్చిన వినతులను పరిష్కరించేందుకు గవర్నర్ తమిళిసై కృషి చేస్తున్నారు. ముందుగా సోషల్ ఇష్యూస్ కింద ఉన్న 40 మంది సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే వారిని సోమవారం రాజ్ భవన్ కు పిలిపించారు. వీరికి లీగల్ సలహాలు, కౌన్సిలింగ్ ఇచ్చేందుకు జాతీయ మహిళ కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ రాజ్ భవన్ కు వచ్చారు. మహిళ దర్బార్ లో ముగ్గురికి గవర్నర్



ఆర్థిక సాయం చేశారు. కవాడిగూడకు చెందిన జ్యోతికి 25 వేలు, మాల్కాజ్ గిరికి చెందిన ఉమారాణికి 25 వేలు, ఆత్మకూరుకు చెందిన కుమారికి 25 వేల ఆర్థికసాయం అందించారు. రేఖాశర్మ దేశంలో ఉన్న మహిళలకు అండగా నిలిచే స్థానంలో ఉన్నారని గవర్నర్ చెప్పారు. మహిళలు తమకున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్తే సంబంధిత శాఖల అధికారులను అదేశిస్తారని చెప్పారు. హైదరాబాద్ లీగల్ సెల్ అథారిటీ కూడా మహిళల సమస్యల పరిష్కారం కోసం ముందుకొచ్చిందన్నారు. తెలంగాణలో ఎన్నో పెండింగ్ కేసులు ఉన్నాయని జాతీయ మహిళ కమిషన్ ఛైర్మన్ రేఖాశర్మ అన్నారు. మహిళలకు ఏవైన సమస్యలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. వారు వినకపోతే రాష్ట్ర మహిళ కమిషన్ లేదా జాతీయ మహిళ కమిషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ లో తమ పోర్టల్ అందుబాటులో ఉందని..దానిలో ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. గవర్నర్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండడం గొప్ప విషయమన్నారు. జూన్ 10న మొదటిసారి గవర్నర్ తమిళిసై మహిళా దర్బార్ ఏర్పాటు చేశారు. మహిళల ఆవేదనను, వారి కష్టాలను తెలుసుకునేందుకు మహిళా దర్బార్ నిర్వహిస్తున్నట్లు గతంలోనే తెలిపారు. మహిళా దర్బార్ కు వందలాదిగా వినతులు వచ్చాయి. ఎక్కువగా భూసమస్యలు.. మహిళలు, బాలికలపై వేధింపులు, అత్యాచారాలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ బదిలీలు.. వంటి అనేక సమస్యలను మహిళలు గవర్నర్ ముందు విన్నవించారు. వారిలో గవర్నర్ రాజ్ భవన్ కు పిలిపించారు.

# గెలుపు లాంఛనమేనా?

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. అనేక రాష్ట్రాల్లో విపక్షాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు ఓటేశారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఓటేశారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ వీల్‌ఛైర్‌లో వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ పీపీఈ కిట్ ధరించి ఓటేశారు. కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్ పూరి, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి ఓటేశారు. ఎంపీలు శశిథరూర్, మల్లిఖార్జున ఖర్గే, దిగ్విజయ్ సింగ్, కేసీ వేణుగోపాల్, చిదంబరం కూడా పోలింగ్ లో పాల్గొన్నారు. రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంట్ ఆవరణలో ఎంపీలు ఓటెయ్యగా.. రాష్ట్రాల అసెంబ్లీలలో ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పార్లమెంటులో దాదాపు 99.18శాతం ఓటింగ్ నమోదైంది. ఈ రోజు రాత్రికి వివిధ మార్గాల ద్వారా బ్యాలెట్ బాక్సులను అసెంబ్లీల నుంచి ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌కు తరలించనున్నారు. ఈ నెల 21న ఎన్నిక ఫలితాలు వెలువడనున్నాయి. 25న కొత్త రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే ఈ ఎన్నికలో మెజార్టీ పార్టీలు ఎన్డీఏ అభ్యర్థి ద్రౌపది ముర్ముకి మద్దతిచ్చాయి. ఆమె 63 శాతానిపైగా మెజార్టీతో గెలిచే అవకాశం ఉందని సమాచారం.. క్రాస్ ఓటింగ్ జరిగితే మెజార్టీ మరింత పెరిగే ఛాన్సుంది. అయితే రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. అనేక రాష్ట్రాల్లో విపక్షాలకు చెందిన ఎమ్మెల్యేలు ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ముకు ఓటేశారు. ఒడిశాలోని కటక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మహ్మద్ ముకీమ్ ముర్ముకు ఓటేసినట్లు వెల్లడించారు. ఆత్మ ప్రభోదానుసారమే తాను ముర్ముకు ఓటేశానని మహ్మద్ ముకీమ్ ప్రకటించుకున్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోనూ రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. సమాజ్‌వాదీ ఎమ్మెల్యేల్లో కొందరు ముర్ముకు ఓటేశారు. ఒకప్పుడు తమ అధినేత ములాయం సింగ్ యాదవ్‌ను యశ్వంత్ సిన్హా ఐఎస్ఐ ఏజెంట్ అన్నారని, నిజమైన సమాజ్‌వాదీ పార్టీ ప్రజాప్రతినిధులెవ్వరూ యశ్వంత్‌కు ఓటెయ్యరని శివ్‌పాల్ యాదవ్ చెప్పారు. బాబాయ్ శివ్‌పాల్ యాదవ్ తీరుతో అఖిలేష్ షాకయ్యారు. ఎస్పీ విరోధులతో శివ్‌పాల్ చేతులు కలిపారని వాపోయారు. సమాజ్‌వాదీ పార్టీతో పొత్తున్న సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ రాజ్‌భర్ కూడా తన ఎమ్మెల్యేలతో కలిసి ముర్ముకు ఓటేశారు. యూపీ అసెంబ్లీ ఆవరణలో యూపీ ఉప ముఖ్యమంత్రి బ్రజేశ్ పాఠక్‌తో కలిసి రాజ్‌భర్ విక్టరీ సింబల్ చూపుతూ ఫొటోలకు ఫోజిచ్చారు. గుజరాత్ ఎన్సీపీ ఎమ్మెల్యే కంధాల్ ఎస్ జడేజా ముర్ముకు ఓటేసినట్లు ప్రకటించారు.

మరోవైపు ముర్ముకు శివసేన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని శివసేన నేత ఆదిత్య థాకరే వెల్లడించారు. అకాళీదళ్ కూడా ముర్ముకు మద్దతు ప్రకటించింది. ఎన్డీయేతో పాటు ఎన్డీయేతర పార్టీల మద్దతు సంపాదిం చిన



ముర్ము దేశ అత్యున్నత పీఠాన్ని అధిరోహించే తొలి గిరిజన మహిళగా ఖ్యాతికెక్కనున్నారు. ఇతర పార్టీల విషయానికొస్తే శరద్ పవార్ సమాజ్ వాదీ పార్టీ నేత, ఎంపీ ములాయంసింగ్ యాదవ్ వీల్ చైర్ పై వచ్చి ఓటు హక్కు వేశారు. టీఆర్ఎస్ ఎంపీలు కేఆర్ సురేష్ రెడ్డి, మాలోతు కవిత, నామా నాగేశ్వరరావు, ఏపీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్, గల్లా జయదేవ్, కింజారపు రామ్మోహన్ నాయుడుతో పాటు ఎంపీలు గౌతమ్ గంభీర్, హర్భజన్ సింగ్, నవనీత్ రాణాతో పాటు పలువురు ఎంపీలు ఓటేశారు. రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ పక్రియ ప్రశాంతంగా సిగింది. సోమవారం మధ్యాహ్నం సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేసీఆర్‌తో పాటు శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా ఓటు వేశారు. వరంగల్ పర్యటనలో ఉన్న సిఎం కెసిఆర్, మంత్రులు సత్యవతి, హరీష్ రావులతో కలసి నేరుగా అసెంబ్లీకి వచ్చారు. విపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 116 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. ఇంకా మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నెల 21న ఎన్నిక ఫలితాలను ప్రకటిస్తారు. ఇక రాష్ట్రంలో శాసనసభలోని కమిటీ హాల్‌లో పోలింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. మంత్రి కేటీఆర్ మొదటి ఓటు వేయగా.. ఆ తర్వాత సీఎం కేసీఆర్ సహా మిగతా





మంత్రులు, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, మజ్లీస్ ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం అనుమతితో ఏపీ వైసీపీ ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్ ప్రారంభమైంది. శాసనసభ కమిటీ హాలులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మంత్రి కేటీఆర్ మొదటి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఓటు వేసారు. అంతకుముందు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మాక్ పోలింగ్‌కు మంత్రులు, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అనంతరం అక్కడి నుంచి బస్సుల్లో నేరుగా అసెంబ్లీకి చేరుకున్నారు. విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థిగా యశ్వంత్ సిన్హా, బీజేపీ అభ్యర్థిగా ద్రౌపది ముర్ము ఎన్నికల బరిలో ఉన్నారు. ఈ నెల 21న ఫలితాలను వెల్లడిస్తారు. కాగా, ఈఎన్నికల్లో రాష్ట్ర శాసనసభ్యుల ఓటు విలువ 132. మొత్తం 119 మందికి సంబంధించిన ఓట్ల విలువ 15,708. పోలింగ్‌కు 15నిమిషాల ముందే అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు వచ్చి చేరుకున్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయడానికి దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ముందే అసెంబ్లీకి చేరుకున్నారు. మొదటి ఓటు బీజేపీ ఎమ్మెల్యేలదే ఉండేలా ఎమ్మెల్యేలు రాజసింగ్, ఈటల రాజేందర్ , రఘునందనరావు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కలిసి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అయితే మంత్రి కేటీఆర్ మొదట ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జగదీప్ ధన్‌ఖడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, భాజపా అగ్రనేతలు పాల్ఒన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు పాల్గొన్నారు. ఆగస్టు 6న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. భారత దేశ రెండో అత్యున్నత పదవికి అభ్యర్థిగా ఎంపికైన జగదీప్ ధన్‌ఖడ్ రాజస్థాన్‌లోని.. ఒక రైతు కుటుంబంలో 1951లో జన్మించారు. రాజకీయాల్లోకి రాకముందు వ్యవసాయం చేశారు. ఆయన కిసాన్‌పుత్ర అనే గుర్తింపు తెచ్చుకున్నారు. చిత్తోడ్‌గఢ్ సైనిక స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన భౌతికశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయవిద్యను అభ్యసించారు. ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు పొందిన ధన్‌ఖడ్.. రాజస్థాన్ హైకోర్టు, సుప్రీంకోర్టులోనూ ప్రాక్టీస్ చేశారు. రాజస్థాన్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. దేశ ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా ధన్‌ఖడ్ తెలిపారు. నాలాంటి సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి ఈ అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదు. నాకు ఇలాంటి అవకాశం ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా నాయకత్వానికి కృతజ్ఞతలు అని జగదీప్ ధన్‌ఖడ్ అన్నారు.

## పశ్చిమ బెంగాల్‌కు తాత్కాలిక గవర్నర్‌గా గణేశన్

మొదటిపేజీ తరువాయి..

ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. జులై 19తో నామినేషన్ల పక్రియ ముగియనుండటంతో సోమవారం ధన్‌కర్ నామినేషన్ వేయనున్నారు. జగ్‌దీప్ ధన్‌కర్ రాజీనామా చేయడంతో పశ్చిమ బెంగాల్‌కు తాత్కాలిక గవర్నర్‌గా లా. గణెళిశన్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రకటించారు. గణెళిశన్ ప్రస్తుతం మణిపూర్ గవర్నర్ గా ఉన్నారు. 2019లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ధన్‌కర్ నియమితులయ్యారు. అటు ఉపరాష్ట్రపతి ఎన్నికలకు ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి మార్గరెట్ అల్వాను పోటీలో నిలిపారు. మంగళవారం అల్వా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఆగస్టు 6న జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పదవీకాలం ఆగస్టు 10న ముగుస్తుంది.

## జూలై 26 నుంచి 5జీ స్పెక్ట్రమ్ వేలం

భారత్‌లో టెక్నాలజీ మరింత ఊపందుకోనుంది. ప్రస్తుతం 4జీ సేవలు అందుబాటులో ఉండగా, త్వరలో 5జీ మొబైల్ నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. జూలై 26 నుంచి ప్రారంభమయ్యే వేలంలో స్పెక్ట్రమ్‌ను కొనుగోలు చేసేందుకు వేలాది కోట్లు వచ్చి పడుతున్నాయి. ఇందు కోసం వేలం ప్రక్రియ ఊపందుకుంది.టెలికాం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ప్రీ-క్వాలిఫైడ్ బిడ్డర్ల జాబితా ప్రకారం.. ఈ వేలం ప్రక్రియ కోసం రిలయన్స్ జియో రూ.14వేల కోట్లు డిపాజిట్ చేసింది. ఇక భారతీ ఎయిర్‌టెల్ తరపున రూ.5500 కోట్లు, వోడాఫోన్ ఐడియా నుంచి రూ.2200 కోట్లు డిపాజిట్ చేసింది. ఇక ఆదానీ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఇప్పటికే సంస్థలు మొత్తం రూ.4 లక్షల కోట్ల మేర అప్లికేషన్ ఫీజు చెల్లించాయి. జూలై 26న 72గిగా హెర్ట్జ్ బ్యాండ్ విడ్త్ వేలం జరగనుంది.అయితే వేలం సమయంలో కనీసం రూ. 4.3 లక్షల కోట్ల విలువైన మొత్తం 72 గిగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్ బ్లాక్‌లో ఉంచబడుతుంది. 5జీ స్పెక్ట్రమ్ వేలం





జూలై 26న ప్రారంభం కానుంది. వివిధ తక్కువ-ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లలో , మిడ్ (3300 మెగాహెర్ట్జ్) హై-బ్యాండ్ రేడియో తరంగాల కోసం వేలం నిర్వహించబడుతుంది. అయితే, అతి చిన్న డబ్బు డిపాజిట్‌తో, 5జీ వేలం సమయంలో అదానీ గ్రూప్ తక్కువ ధర స్పెక్ట్రమ్ కోసం వేలం వేసే అవకాశం ఉంది. ఈ రంగంలోకి కొత్తగా ప్రవేశించినందున అదానీ డేటా నెట్‌వర్క్‌లు (నేషనల్ ఏరియా), గుజరాత్ సర్కిల్‌కు అధికారంతో ఏకీకృత లైసెన్స్ మంజూరు కోసం జూన్ 28, 2022 లేఖ అందుకుంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా మరియు అదానీ డేటా నెట్‌వర్క్‌లకు వారి డిపాజిట్ల ఆధారంగా వరుసగా 1,59,830, 66,330, 29,370,1,650 పాయింట్లు కేటాయించబడ్డాయి. ఈ నెల ప్రారంభంలో 5జీ వేలంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్న నలుగురి దరఖాస్తుదారుల పేర్లను విడుదల చేసింది. ఇది జూలై చివరి నాటికి పూర్తి కానుంది. భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఇండియా, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ లకు 5జీ టెక్నాలజీ ట్రయల్స్ నిర్వహించడానికిఅనుమతిని మంజూరు చేసిందని టెలికాం మంత్రిత్వ శాఖ ఈ ఏడాది బడ్జెట్ సెషన్‌లో రాజ్యసభకు తెలిపింది. ప్రస్తుతానికి, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా టెలికాం పరికరాల తయారీదారులైన ఎరిక్సన్, నోకియాతో కలిసి 5జీ గేర్‌ను పరీక్షిస్తున్నాయి. ఇంతలో శామ్సంగ్ 5జీ నెట్‌వర్క్‌లను పరీక్షించడానికి రిలయన్స్ జియోతో చేతులు కలిపింది.

కెనడా లో తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ధూంధాం 2022 వేడుకలు

### ఆకట్టుకున్న భోనాలు, మహా జాతర సమ్మక్క -సారలమ్మ

హైదరాబాద్ జూలై (ప్రజా మంటలు) : తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రేటర్ టోరంటో నగరంలో, తెలంగాణ వాసులు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ధూమధామ్ 2022 ఉత్సవాలు ఒకెవీల్లేలో ఘనంగా జరుపుకున్నారు. సంబరాలను కార్యదర్శి, దామోదర్ రెడ్డి మాది ప్రారంభించగా, విష్ణుప్రియ ఈద, కవిత తిరుమలాపురం, దీప గజవాడ, రజని మాది మరియు వసంత రుద్రోజి దీప ప్రజ్వలన చేసారు.

తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షుడు ఈద రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ప్రక్రియ లో టొరంటో నగరం నుండి %జూ% ఆధ్వర్యములో చేసిన కృషి ని కొనియాడారు మరియు ఫౌండేషన్ కమిటీ చైర్ వేణు రోకండ్ల, ట్రస్టీ చైర్ సంతోష్ గజవాడ, వైస్ ప్రెసిడెంట్ మన్నెం శ్రీనివాస్ కల్చరల్ సెక్రటరీ కవిత తిరుమలాపురం, ఆరంభ ప్రసంగం తో, అమర వీరులకు



శ్రద్ధాంజలి ఘటించారు.

కార్యక్రమములో ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత, వర్చ్యువల్ గా పాల్గొని, కార్య వర్గ సభ్యులకు, కెనడా తెలంగాణ, తెలుగు వాసులకు ధూమ్ ధామ్ 2022, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ, తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

తెలంగాణ యాసను సినిమా ప్రపంచానికి తెలుపుతూ, వాడకంలో తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు గౌరవ అతిథి తనికెళ్ళ భరణి వర్చ్యువల్ గా పాల్గొని ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి ధీరజ్ పరీఖ్ కాన్సుల్ జనరల్- వెల్ఫేర్, గెస్ట్ స్పీకర్ ఒంటారియో రాష్ట్ర ఎంపీపీ దీపక్ ఆనంద్ విచ్చేసి, తెలంగాణ సంస్కృతిని భావి తరాలకు చేర్చే విధానాన్ని అభినందిస్తూ గవర్నమెంట్ అభినందన పత్రాన్ని ప్రెసిడెంట్ కు అందచేసారు.



తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేల బోనాల ఊరేగింపుతో, మేడారం తెలంగాణ మహా జాతర సమ్మక్క - సారలమ్మ ను చిలకల గుట్ట ద్వారా తీసుకు వచ్చే విధానం, శ్రీ విజయకుమార్ తిరుమలాపురం మరియు శ్రీ మూర్తి కలగోని డప్పు వాయిద్యాలతో ఘనంగా చిన్నారుల జాతర ప్రదర్శించిన తీరును సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. తదుపరి కార్యక్రమములో%గా %..ఎత్తరాజెండా పాట పై 15 మంది చిన్నారులు కనుల విందుగా నృత్యాన్ని ప్రదర్శించారు. ధీరజ్ బర్ల, లక్ష్మి సంధ్య లు, పాటల లొల్లి తో ధూమ్ ధామ్ గ సభికులను ఉద్రూతలూ ఊగించారు.

ఈ సంబరాలు తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, నవీన్ ఆకుల, ఉదయ్ భాస్కర్ గుగ్గిళ్ల. బోర్డు అఫ్ ట్రస్టీ, శ్రీనివాస్ రెడ్డి దేపా, రాజేష్ అర్రా, ప్రకాష్ చిట్యాల, మనోజ్ రెడ్డి. ఫౌండేషన్ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ తిరుమలాపురం, కోటేశ్వర్ రావు చిత్తలూరి, శ్రీనివాస్ తిరునగరి, దేవేందర్ రెడ్డి గుజ్జుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి, శ్రీ రాహుల్ బాలినేని, కుమారి ధాత్రి అంబటి వేడుకల మాస్టర్స్ గా వ్యవహరించారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం కృతజ్ఞత వందన సమర్పణతో విజయవంతము గా ముగిసాయి.

# వరద బాధితులను పరామర్శించిన కృష్ణారావు

**ధర్మపురి జూలై 18(ప్రజా మంటలు) :** ఇటీవల అనూహ్య రీతిలో వచ్చిన గోదావరి



వరదల తాకిడికి ధర్మపురి క్షేత్రంలో జరిగిన నష్టాన్ని సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. వరద బాధితులను స్వయంగా కలిసి పరామర్శించారు. నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి నష్టపరిహారం ప్రభుత్వ పరంగా చెల్లించాలని ఆయన కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, కస్తూరి శ్రీనివాస్, సీపతి సత్యనారాయణ, పొడిటి రవి తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వ సాయం పంపిణీ

**చొప్పదండి జూలై 18 (ప్రజా మంటలు ) :** మండలం లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా దెబ్బతిన్న ఇళ్లకు మంజూరు అయిన



లబ్ధిదారుల డబ్బులు పంపిణీ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ హాజరయ్యారు కుంట, కోనేరు పల్లి ,కాట్నపల్లి మరియు సాంబయ్య పల్లి లో సంబంధితులకు పంపిణీ చేశారు. రవీందర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ వారి విశేష కృషి కారణంగా, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తక్షణ సహాయం కింద చొప్పదండి మండలంలో వివిధ గ్రామాలలో 31 మందికి గాను ఒక్కరికి 3200 చొప్పున మొత్తం 99 వేల 200 రూపాయలు విడుదల చేశారని , ప్రత్యేకంగా కృషిచేసిన జిల్లా కలెక్టర్ కు స్థానిక తాసిల్దార్ శ్రీమతి రజిత కు, రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు , వార్డు సభ



జగిత్యాల జిల్లా , కొడిమ్యాల మం. జేఎన్టీయూ ఎక్స్ రోడ్ వద్ద ఎదురెదురుగా వస్తున్న డీసీఎం వ్యాను ఆటో ఢీకొనడంతో, ఆటోలో ఉన్న పిట్టల చిన్న మల్లయ్య అనే వ్యక్తి మృతి.

# రిపోర్టర్ జమీర్ కుటుంబానికి అండగా ఉంటా

మాజీ మంత్రి, రాజేశం గౌడ్

**జగిత్యాల జులై 18 (ప్రజామంటలు):** తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ విధి నిర్వహంలో ప్రమాదవశాత్తు మృతి



చెందిన జగిత్యాల ఎన్టీవీ రిపోర్టర్ జమీర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధాకరం అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అధైర్యపడవద్దని ఎల్లా వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ తో అలాగే సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆయన వెంట వాసాల వెంకటేష్, సల్లూరి రాజు గౌడ్ మరియు ముస్లిమ్ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామస్తుల కోసం విద్యుత్ కార్యాలయం ముందు

## మేడిపల్లి సత్యం ధర్నా

**కరీంనగర్, జూలై 18( ప్రజామంటలు):** రామడుగు మండలంలోని వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లి గ్రామానికి గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులతో కలసి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం కరీంనగర్ లోని ఎస్ ఈ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వారం రోజుల నుండి మొత్తం గ్రామానికే విద్యుత్ సరఫరా లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు నిమ్మకి నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ రోజుల్లో క్షణిక కాలంపాటు విద్యుత్ లేకుంటే భరించలేని పరిస్థితుల్లో వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేకుండా అక్కడి ప్రజలు, చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కనీసం వారికి తాగడానికి నీళ్ళ సదుపాయం కూడా లేదన్నారు. మొన్న కురిసిన భారీ వర్షాలకు పాములు, విషపురుగులు ఇళ్లలోకి వస్తుండటంతో రాత్రివేళల్లో వాళ్ళు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలంతా ఇంతగా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాత్రం దళితబందు పేరిట కమీషన్లు దండుకుంటూ ఆస్తులను పోగేసుకోవడంలో చొరవ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే సుద్దాలపల్లి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ కలెక్టరు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.గ్రామస్తుల కోసం విద్యుత్ కార్యాలయం ముందు మేడిపల్లి సత్యం ధర్నా. విద్యుత్ అధికారుల అలసత్వంపై మేడిపల్లి సత్యం ఆగ్రహం.రామడుగు మండలంలోని వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లి గ్రామానికి గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులతో కలసి చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం కరీంనగర్ లోని %ాజు% కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వారం రోజులనుండి మొత్తం గ్రామానికే విద్యుత్ సరఫరా లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు నిమ్మకి నీరెత్తినట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ రోజుల్లో క్షణిక కాలంపాటు విద్యుత్ లేకుంటే భరించలేని పరిస్థితుల్లో వారం రోజులుగా విద్యుత్ సరఫరా లేకుండా అక్కడి ప్రజలు, చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కనీసం వారికి తాగడానికి నీళ్ళ సదుపాయం కూడా లేదన్నారు. మొన్న కురిసిన భారీ వర్షాలకు పాములు, విషపురుగులు ఇళ్లలోకి వస్తుండటంతో రాత్రివేళల్లో వాళ్ళు



భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలంతా ఇంతగా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాత్రం దళితబందు పేరిట కమీషన్లు దండుకుంటూ ఆస్తులను పోగేసుకోవడంలో చొరవ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే సుద్దాలపల్లి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేకుంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ కలెక్టరు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్, చొప్పదండి,రామడుగు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బొమ్మరవేణి తిరుపతి, రామిడి రాజిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓం ప్రకాష్, పొన్నాల అజయ్,గాజుల అజయ్, పిండి సత్యనారాయణ రెడ్డి, అఖిల్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'సింగపూర్' తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యం లో

# కన్నుల పండువగా బోనాలు

**మల్యాల జూలై 18 (ప్రజామంటలు):** ఈ ఏడాది కోవిడ్ నిబంధలను సడలించడంతో సింగపూర్ బోనాల పండుగ వేడుకలు తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) టిసిఎస్ఎస్ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగాయి. ఇక్కడి సుంగే కేడుట్ లోని శ్రీ అరస కేసరి శివన్ దేవాలయంలో సింగపూర్ ప్రభుత్వం, ఆలయ నిబంధనలకు లోబడి ఘనంగా బోనాలు సమర్పించారు. స్థానిక నిబంధనల ప్రకారం భౌతిక దూరం పాటిస్తూ భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. సమస్త ప్రజలపై ఆ మహంకాళి తల్లి ఆశిస్సులు ఉండాలని, ప్రపంచం కరోనా కోరల నుంచి పూర్తిగా ఉపశమనం పొందాలని సభ్యులు ప్రత్యేక పూజలు చేసినట్టు తెలిపారు.వందల మంది భక్తులు పాల్గొన్న ఈ బోనాల ఊరేగింపులో బోనాలు, తొట్టెలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ బోనాల పండుగను సింగపూర్ కు ఆరేళ్ల క్రితం పరిచయం చేయడం ద్వారా టీసీఎస్ఎస్ పేరు చరిత్రలో నిలిచింది. అది సొసైటీకి దక్కిన అదృష్టంగా వారు భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందజేయడంలో ఏకైక తెలంగాణ సంస్థ, టీసీఎస్ఎస్ అని తెలిపారు. ఈ ఏడాది బోనం సమర్పించిన వారిలో బండ శ్రీదేవి మాధవ రెడ్డి, గోనె రజిత నరేందర్ రెడ్డి, గడప స్వాతి రమేశ్, మద్దుకుంట్ల స్వరూప రాజు, గడంశెట్టి స్వరూప్, దార అలేఖ్య ఉన్నారు. వీరితో పాటు ఫణి రోజా రమణి అమ్మవారికి కోసం తొట్టెలను స్వయంగా పేర్చి తీసుకువచ్చింది.ఈ వేడుకలకు సమన్వయకర్తలుగా నంగునూరి సౌజన్య, గర్రెపల్లి కస్తూరి, ఉపాధ్యక్షులు గోనె నరేందర్ రెడ్డి, సంస్థాగత కార్యదర్శి గడప రమేష్ బాబు వ్యవహరించారు. అదే విధంగా సంబరాలు విజయవంతంగా జరిగేందుకు సహాయం అందించిన దాతలకు, మై హోమ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల పై



ఉజ్జయని మహంకాళీ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లప్పుడు సొసైటీ వెన్నంటే ఉంటూ సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.

## రైతు రుణమాఫీ మరియు పసల్ (పంటల)

# భీమా యోజన వెంటనే అమలు చేయాలి

**తరిగొప్పుల/ నర్మెట్ట జులై 18 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్ గారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు నర్మెట్ట మండల కేంద్రంలో 2018 ఎలక్షన్లో కేసీఆర్ మ్యాని ఫెస్టో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయల వ్యవసాయ రుణాలు వడ్డీతో సహా మాఫీ చేయాలని మరియు రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ పంటల భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఇన్చార్జి రంగారెడ్డి, మరియు బిజెపి నర్మేట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.... 2018 ఎన్నికల్లో కేసిఆర్ మీ మ్యాని పేస్టులో తిరిగి అధికారంలోకి రాగానే రైతులకు లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను ఏక మొత్తంగా మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు ఫాలవుతున్నారు అని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్న మీ హామీ నేటికి అమలు కాకపోవడం వలన బ్యాంకుల్లో అసలు మరియు వడ్డీతో సహా పెరిగిపోయి బ్యాంకుల్లో పరపతి కోల్పోయిన రైతులు వ్యవసాయ అవసరాల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అధిక వడ్డీలకు రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. దఫాల వారిగా రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను వడ్డీతో సహా వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మరియు దేశవ్యాప్తంగా అతివృష్టి అనావృష్టితో రైతు నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ (పంటల) భీమా యోజన తెలంగాణలో మీ ప్రభుత్వం అమలు చేయని కారణంగా తెలంగాణ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని



ఆంజనేయులు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి భూక్య కిషన్, సీనియర్ నాయకులు శంకరయ్య, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల నియమితులైన మేడే రాజీవ్ సాగర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్





నూతన రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా హైదరాబాద్ అసెంబ్లీలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్లి, అసెంబ్లీ హాలు హాజరు పట్టికలో తన సంతకం నమోదు చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్



జనగామ జిల్లా కేంద్రంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు స్లాబ్ పెచ్చులు ఊడి పోతున్నాయి. అయినప్పటికీ ఇందులోనే కోర్టు నడుస్తుంది. కావున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

## క్యాన్సర్ రోగులకు ఆసరాగా

# 'ఆస్య ఫౌండేషన్' నెక్లెస్ రోడ్ లో వాక్ ధన్

**హైదరాబాద్ జూలై 18 (ప్రజామంటలు):** క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను




ఆదుకునేందుకు హైదరాబాద్ ఆస్య ఫౌండేషన్ నెక్లెస్ రోడ్ లో అవగాహన వాక్ ఫర్ హెూప్ పేరిట జల విహార్ నుండి పీపుల్స్ ప్లాజా వరకు వాక్ ధన్ నిర్వహించారు. ఈ వాక్ ను సీబీఎస్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ బాలలత , యాక్టర్ శ్రీ విష్ణు, టిఆర్ఎస్ నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 24 మంది చిన్నారుల వైద్యం కోసం నిధులు సేకరించడానికి ఆస్య ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. గత ఎనిమిదేళ్లగా 50 మంది చిన్నారులకు వైద్యాన్ని అందించామని, రానున్న రోజుల్లో 500 మంది క్యాన్సర్ రోగులకు వైద్యం అందించడమే లక్ష్యమని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నుండి పాల్గొన్న సభ్యులు వైస్ ప్రజిడెంట్ మధుకర్, శివ యాదవ్, రష్మీ రెడ్డి, ఇందు, రోహిణి, శ్వేతా, అఖిల్ వాక్ ధన్ లో పెద్ద ఎత్తున యువతి యువకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుడు ఎక్కలదేవి మృతి

## సిపిఎం ప్రజా సంఘాల పరామర్శ
## 50 కిలోల బియ్యం అందజేత

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** జనగామ పట్టణం 3వ వార్డు



బాలాజీ నగర్ కు చెందిన పేద చేనేత కార్మికుడు ఎక్కలదేవి రామచంద్రం ఇటీవల మరణించడంతో కుటుంబ సభ్యులను సిపిఎం జనగామ జిల్లా కమిటీ, ప్రజాసంఘాలు పరామర్శించి ఓదార్చి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి ఐద్వా పట్టణ నాయకురాలు బూడిద జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, కాలనీ వాసులు ఉప్పల అనూష, పెంట శోభ రామచంద్రం కుటుంబాన్ని కలిసి భరోసా ఇచ్చారు.



ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ, ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు కాకుండా వేరే వేరే పేర్లతో అమ్ముతూ విద్యార్థులను, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై నిబంధనలకి విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ. తరపున జనగామ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన అభిగౌడ్.

# ప్రజా సమస్యలే ఎజెండాగా పార్లమెంట్ సాగాలి !

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న వేళ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, దేశం ఎదుర్కొం టున్న సవాళ్లపై సమగ్రమైన చర్చలు జరగాలి. వ్యక్తిగత దూషణలు, పార్టీల ఎజెండాలు పక్కన పెట్టి ప్రజల పక్షాలన విపక్షాలతో పాటు అధికార పక్షం కూడా చర్చ చేయాలి. ప్రధానంగా జిఎస్టీ వడ్డింపుల భారంతో ప్రజలు పడుతున్న నరకయాతనలను విపక్షాలు చర్చించాలి. ఆదాయం వస్తుందన్న ఆనందంలో ప్రభుత్వం ఉంది. ఇది సరికాదు. పన్నులు ఏ రూపంలో ఉన్నా ప్రతక్ష్యంగా దాని ప్రభావం సామాన్యులపైనే అన్నది గుర్తించాలి. ఎన్నికల్లో గెలవడం ప్రజామోదం కాదని గుర్తించాలి. ఎన్నికల్లో గెలవడానికి నానాగడ్డి కరిచిన సంగతి ప్రజలకు తెలుసు. అలాగే తమకు ప్రజామోదం ఉందని అనుకుంటున్నట్లే మోడీ కూడా తమకు ప్రజామోదం ఉందని..అందుకే తాము చేస్తున్న పనులన్నీ ప్రజల కోసమే అని భావిస్తున్నారు. ఈ రకమైన వాదన ప్రాంతీయ పార్టీలకు గానీ, మోడీకి గాని మంచిది కాదు. ఈ ఎనిమిదేళ్ల కాలాన్ని తీసుకుంటే దేశంలో ప్రజల ఆర్థికస్థితిగతులు దారుణంగా దెబ్బతిన్నాయి. రూపాయి విలువ దారుణంగా పడిపోయింది. పన్నుల భారం మోయలేనిదిగా మారింది. నోట్ల రద్దు మొదలు,జిఎస్టీ వరకు వేస్తున్న పన్నులన్నీ ప్రజలు పీల్చిపిప్పి చేసేలా ఉన్నాయి. ఓ వైపు కేంద్రం వేస్తున్న పన్నులు..మరోవైపు రాష్ట్రాలు వేస్తున్న పన్నులు తడిసి మోపెడవుతున్నాయి. మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల నడ్డి విరిచేలా తయారయ్యాయి. ఈ పరిస్థితులు మారాలి. పన్నులు ఏవైనా ప్రత్యక్షంగా,పరోక్షంగా జలపైనే పడుతాయని గుర్తించాలి. భారత్ లో మొదటి నుంచీ పన్ను వ్యవస్థ సమర్థంగా లేదనే చెప్పాలి. పన్నులు వసూలు చేయడం ..ఓట్ల కోసం పథకాలు పెట్టడం అన్న పద్దతి పోవాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలువుతున్న వివిధ రకాల పథకాలు.. డబ్బుల పందేరం చూస్తుంటే చేతికి ఎముకలు లేనంతగా సాగుతున్నాయి. ఇవన్నీ కూడా పాలకుల అబ్బ సొత్తు కాదు. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన పాలకులు ఇబ్బడిముబ్బడిగా చేస్తున్న ఖర్చులకు ఎవరు బాధ్యులన్నది ముందుగా చర్చ చేయాలి. భారతదేశం పేదల సమాహారం అని గుర్తించాలి. పేదల పేరు చెప్పి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పన్నుల చెల్లింపులను పెంచడమే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. సోమవారం నుంచి సామాన్యుడి హోమ్ బడ్జెట్ మరింత భారం అయ్యింది. అనేక గృహోపయోగ వస్తువులు, హోటళ్లలో రూమ్ బుకింగ్, బ్యాంకింగ్ సేవలపై జీఎస్టీ భారం మరింత పెరిగింది. గత నెల చండీగఢ్‌లో జరిగిన జీ ఎస్టీ కమిటీ సమావేశం ఇందుకు ఆమోదముద్ర వేసింది. ఇప్పటి వరకు పన్ను మినహాయింపు ఉన్న అనేక వస్తువులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావటంతో పాటు కొన్ని వస్తువులపై జీఎస్టీ మరింత పెంచేందుకూ ఈ సమావేశం ఆమోదం తెలిపింది. సవరించిన కొత్త జీఎస్టీ రేట్లు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని వస్తు, సేవలు మరింత భారం కానున్నాయి. దీంతో ఓ రకంగా సగటు జీవిపై ధరల పిడుగు పడిందనే చెప్పాలి. ఏడాదిలో 32శాతం భారం పడింది. ధరాభారంతో సామాన్యుడు చితికి పోతున్నాడు. గత ఏడాది కాలంలో మసాల దినుసులు, సబ్బులు, బియ్యం మొదలుకుని అనేక వినియోగ వస్తువుల ధరలు సగటున 32 శాతం పెరిగాయి. ఏడాది క్రితం మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉపయోగించే సన్న బియ్యం కిలో రూ.40–41 మధ్య లభించేది. ఇప్పుడదే బియ్యం కిలో రూ.48 నుంచి రూ.50 పలుకుతోంది. బిజోమ్ అనే రిటైల్ ఇంటలిజెన్స్ సంస్థ ఒక నివేదికలో ఈ విషయం వెల్లడించింది. గత ఏడాది జూన్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో కొత్తిమీర కట్ట 16.9 శాతం, గరం మసాలా ప్యాకెట్ల ధర



15.6 శాతం పెరిగాయి. బ్రాండెడ్ పాలు, బ్రెడ్‌ల ధరలూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో 5.4 నుంచి 12.3 శాతం పెరిగాయి. ఇదే సమయంలో బ్రాండెడ్ సబ్బులు, ఫ్లోర్ క్లీనర్లు, డిటరెజ్‌ఎంట్ల ధరలూ 9.7 శాతం నుంచి 15 శాతం వరకు కొండెక్కాయి. బ్రాండెడ్ బాస్మతి బియ్యం ధర 32 శాతం పెరిగింది. ఇదే సమయంలో వెన్న, నెయ్యి ధరలూ 5.3 శాతం నుంచి 7.7 శాతం పెరిగాయి. సోమవారం నుంచి పలు ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను పోటు పడుతోంది. ప్రభుత్వం వెతికివెతికి ఏయే రకాల పై పన్నులు వేయవచ్చో ఆలోచిస్తోంది. ఇంతకన్నా దారుణం ఉండదు. జిజియా పన్నులాగా అసలు పన్ను లేని వస్తువు కానరావడం లేదు. ఈ జాబితాలో తాజాగా చెంచాలు, షార్ప్‌నర్స్, చెక్‌బుక్స్ సహా మరికొన్ని వస్తువులు చేరాయి. ఇదేనా మనం సాధించిన అభిశృద్ధి, పురోగతి అన్నది అధికార విపక్షాలు చర్చించాలి. 12 శాతం పన్ను పరిధిలోఉండే వస్తువుల్లో తాజాగా సోలార్ వాటర్ హీటర్లు, యంత్రాలుఅన్ని రకాల తోలు వస్తువులుఅన్ని రకాల ప్రింటెడ్ మ్యాపులు, చార్టులు రోజువారీ అద్దె రూ.1,000 వరకు ఉండే హోటల్ రూమ్ లు, ప్రభుత్వ స్థలాల్లో మట్టిపని, సబ్ కాంట్రాక్టులకు సంబంధించిన వర్క్ కాంట్రాక్టులు చేరాయి. 8శాతం పన్ను పరిధిలోని వస్తువులు ఎల్‌ఈడీ బల్బులు, సిరా, చాకులు, బ్లేడ్లు, పెన్సిల్ షార్ప్‌నర్లు, బ్లేడ్లు, స్పూన్లు, ఫోర్కులు, గరిటెలు, స్కిమ్మర్లు, కేక్ సర్వర్లుప్రింటింగ్, రైటింగ్, డ్రాయింగ్ కోసం ఉపయోగించే ఇంక్, ఫిక్సర్, మెటల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులువిద్యుత్, సైకిళ్లతో నడిచే పంపులు, పాడి పరిశ్రమ కోసం ఉపయోగించే యంత్ర పరికరాలువిత్తనాలు, ఆహార ధాన్యాలు, పప్పుల క్లీనింగ్, సార్టింగ్, విత్తనాల గ్రేడింగ్ యంత్రాలుచిరు ధాన్యాల మిల్లింగ్ కోసం ఉపయోగించే యంత్ర పరికరాలువెట్ గ్రైండర్లు, ఎయిర్ బేస్డ్ ఆటా చక్కి, చెక్ బుక్‌లురోడ్లు, వంతెనలు, రైల్వే, మెట్రో, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, స్మశానాల నిర్మాణ పనుల వర్క్ కాంట్రాక్టులుకేంద్ర–రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల నిర్వహణలోని చారిత్రక ప్రాధాన్యత ఉన్న కట్టడాలు, కాలువలు, ఆనకట్టలు, పైప్‌లైన్లు, నీటి సరఫరా ప్లాంట్లు, విద్యా సంస్థలు, ఆస్పత్రులకు సంబంధిం చిన వర్క్ కాంట్రాక్టులు చేరాయి. జీఎస్టీ పరిధిలోఐసీయూ మినహా రోజువారీ అద్దె రూ.5,000 పైన ఉండే ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వర్తించని హాస్పిటల్ రూమ్‌లుప్రీ ప్యాకేజ్డ్ లేదా లేబుల్డ్ బియ్యం, గోధుమ పిండి, బటర్ మిల్క్, పెరుగు, లస్సీ, పన్నీర్ కూడా చేరాయి. వీటికి పార్లమెంట్ జవాబుదారీగా ఉండాలి. ప్రజలకు సమాధానం చెప్పుకోవాలి. ప్రజలపై పడుతున్న భారాన్ని వెంటను సమావేశాల్లో చర్చించాలి. విపక్షాలు ఐక్య కార్యాచరణతో ప్రభుత్వాన్ని నిలదీయాలి. గోలచేసి వాకౌట్లు చేస్తే సరిపోదని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే రాజకీయ పార్టీలను ప్రజలు నమ్మ స్థితి పోతుందని గుర్తించాలి. ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చేలా రాజకీయాలను పక్కన పెట్టడం ద్వారా ప్రజలపక్షం వహించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# నక్క సమయస్ఫూర్తి

ఒక అరణ్యంలో ఒక సింహం నివసిస్తోంది. వృద్ధాప్యం వలన మునపటిలా వేగంగా పరిగెత్తి, జంతువులను వేటాడి ఆహారం సంపాదించుకునే శక్తి కోల్పోయింది.. అందువలన ఆహారం కోసం చాలా కష్టపడాల్సి వస్తోంది. ఇతర జంతువులకు కూడా ఈ ముసలి సింహం అంటే భయం పోయింది.

ఒకరోజు అది ఆహారం కోసం అడవిలో తిరుగుతుండగా, దానికి ఒక గుహ కనిపించింది.. ఇక్కడ తనకు తప్పక ఆహారం దొరుకుతుందన్న ఆశతో గుహ లోపలికి అడుగుపెట్టింది. సుపరిచితమైన వాసన ఎదురవడంతో ఇక్కడ మంచి భోజనం దొరకవచ్చునని తనకు తానే చెప్పుకొని సంతోషపడింది.. గుహ ఖాళీగా కనిపించడంతో ఒకింత నిరాశకు గురైనా, ఏదో ఒక జంతువు రాకపోదు, అంతవరకు ఎదురు చూస్తాను అని అక్కడే ఎదురుచూడసాగింది.

గుహ ఒక నక్క యొక్క నివాసం. ప్రతిరోజూ, నక్క ఆహారం కోసం బయటకు వెళ్లి సాయంత్రం విశ్రాంతి తీసుకోవడానికి గుహకు తిరిగి వచ్చేది. ఆ సాయంత్రం, నక్క భోజనం చేసి ఇంటి వైపు బయలుదేరింది. కానీ దగ్గరికి వచ్చేసరికి దానికి ఏదో తేడాగా అనిపించింది. . గుహ, పరిసర ప్రాంతాలు అంతా చాలా నిశ్శబ్దంగా ఉన్నాయి.. "ఏదో తప్పు జరిగింది, రోజూ ఈ సమయానికి గోల గోల చేసే అన్ని పక్షులు మరియు కీటకాలు ఎందుకు మౌనంగా ఉన్నాయి?" నక్క తనలో తాను అనుకుంది.

నక్క చాలా నెమ్మదిగా మరియు జాగ్రత్తగా తన గుహ వైపు వెళ్ళింది., పరిసర ప్రాంతాలన్నీ కలియదిరిగింది., ఏమైనా ప్రమాద సంకేతాలు కనిపిస్తున్నాయా అని క్షుణంగా పరిశీలించింది.. కాని గుహ ముఖ ద్వారం వద్దకు వచ్చేసరికి నక్కకు ఏదో ప్రమాదం జరగబోతొందనిపించింది. "అంతా బాగానే ఉందని నేను నిర్ధారించుకోవాలి," అనుకుంది నక్క. తన తెలివంతా ఉపయోగించి అది ఒక ప్రణాళికను అలోచించింది..

వెంటనే గుహ ముఖద్వారం వద్ద నిల్చోని "



ఓ నా ప్రియమైన గుహ ? ఈ రోజు నీకేమైంది ? ఎందుకింత మౌనంగా వున్నావు ? నేను నీ స్నేహితుడిని కదా? నీ సమస్య నాకు చెప్పకుడదా?" అని సౌమ్యంగా అంది.

నక్క స్వరం గుహలోపల లోతుగా ప్రతిధ్వనించింది. అప్పటికి తన ఆకలిని అదుపు చేసుకోలేని సింహం తనలో తాను ఇలా అనుకుంది, "నేను ఇక్కడ ఉండడం వల్లనే ఆ గుహ నిశ్శబ్దంగా ఉంది. ఏదో తప్పు జరిగిందని నక్క గ్రహించేలోపు, నేను ఏదో ఒకటి చేయాలి." అనుకొంది.

నక్క పిలవడం కొనసాగించింది, "ఎప్పుడూ గల గల కబుర్లు చెప్పే నువు మౌనంగా వుంతే భరించలేను, వెంటనే నేను వెళ్ళిపోతాను"దాదాపుగా హెచ్చరిస్తునట్లు అంది.

నోటి దగ్గరకు వచ్చిన ఆహారం తప్పించుకుంటుందని గ్రహించిన సింహం స్వరం తగ్గించి "నా మిత్రమా, ఇంటికి స్వాగతం" అని పిలిచింది.

స్వరం ఎంత తగ్గించినా సింహం యొక్క గర్జన, గర్జనే కదా. అదంటే అన్ని పక్షులు, జంతువులకు హడల్. సింహం గర్జన విని పక్షులు పెద్దగా కిలకిలలాడి ఎగిరిపోయాయి. నక్క విషయానికొస్తే, అది భయంతో వణకడం ప్రారంభించింది.. సింహం నక్కపై దుమికేలోగా సర్వ శక్తులు స్వాధీనంలోకి తెచ్చుకొని బ్రతుకుజీవుడా పరుగులు తీసింది.. తన తెలివితేటలు, సమయస్ఫూర్తితో నక్క ఆ రోజు ప్రాణాలు రక్షించుకోగలిగింది. సింహం తన మూర?త్వానికి తనను నిందించుకుంది.

సి హెచ్ ప్రతాప్
హైదరాబాద్, 91368 27102

# అబద్ధాలతో అభివృద్ధి ప్రచారం

### క్షేత్రస్థాయిలో వెక్కిరిస్తున్న నిజాలు

### బహిరంగ మలవిసర్జన, విద్యుత రంగాల్లో అసత్యాలు

### లెక్కలు మార్చినంత మాత్రాన దాగని సత్యాలు

న్యూఢిల్లీ,జూలై18 : ప్రభుత్వాలు ఉన్నదానికి అతిశయం జోడించి ఎక్కువచేసి చెప్పుకోవడం సహజం. కానీ మోడీ ప్రభుత్వం లేనిదానిని కూడా ఉన్నట్టుగా, జరగనిదానిని జరిగినట్టుగా చెప్పడమే ఆశ్చర్యం కలిగిస్తోంది. అతిశయాలకు కూడా ఓ హద్దు ఉండడం లేదు. లోపాలను అంగీకరించలేకపోవడం కనిపిస్తోంది. గతంలో భారత్ వెలిగిపోతోందన్న ప్రచారాన్ని మించి ఇప్పుడు మోడీ ప్రభుత్వ ప్రచారాలు సాగుతున్నాయి. ప్రజలు ఏమనుకుంటారో అన్న ఆలోచన ఉండడం లేదు. బహిరంగ మలవిసర్జన నుంచి గ్రామీణభారతం పూర్తిగా విముక్తి చెందిందని ప్రభుత్వం చేస్తున్న వాదనలో నిజం లేదని వాస్తవాలు చెబుతున్నాయి. 4371 నగరాలను ఈ విధంగా ప్రకటించినట్టు, పారిశుద్ధ్యం నూరుశాతం మెరుగుపడినట్టు, 11కోట్ల ఇళ్ళలో మరుగుదొడ్లు నిర్మించినట్టు ప్రభుత్వం లెక్కలు చెప్పింది. సౌత్ ఏషియన్ లేబర్ నెట్‌వర్క్ గత ఏడాది చేసిన సర్వే ప్రకారం భారత జనాభాలో 45 శాతం ఇంకా బహిరంగ విసర్జననే పాటిస్తున్నారు. పన్నెండులక్షల మరుగుదొడ్లు ఇంకా నిర్మించాల్సి ఉంది. ఇక, బహిరంగ మలవిసర్జనకు దూరమైన నగరాలంటూ ప్రభుత్వం ప్రకటించిన వాటిలో నిజానికి 1276 నగరాల్లోనే పూర్తిగా పనిచేస్తున్న, నీటి సదుపాయం ఉన్న మరుగుదొడ్లు ఉ



న్నాయి. పోషకాహారలోపం నుంచి 2022 కల్లా భారతదేశానికి విముక్తి పొందినట్లుగా ప్రకటించారు. పోషకాహారాన్ని అందించడం లక్ష్యంగా మిషన్ 'పోషణ్' పనిచేస్తున్నది. పోషకాహారాన్ని సమకూర్చేందుకు ఒక లక్షా ఎనభై ఒక్కవేల కోట్లు కేటాయించారని లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో విడుదలైన గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో మొత్తం 116 దేశాల్లో భారతదేశం 101వ స్థానంలో ఉంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ స్కీమ్ మరో నిజం బయటపెట్టింది. 15 నుంచి 49 సంవత్సరాల మధ్య ఉన్న మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పిల్లల్లో 11శాతం మందికి మాత్రమే సమతుల్యమైన ఆహారం లభ్యమవుతోంది. తక్కువ బరువున్నవారు 32.1 శాతం, ఎదుగు దల ఆగిపోయినవారు 35.5శాతం అంటూ ఈ నివేదిక చాలా వివరాలు తెలియచేసింది. ఏ ప్రభుత్వ మైనా అధికారంలో ఉన్నప్పుడు గొప్పలు చెప్పుకోవడం సమజమే. జీడీపీ అభివృద్ధి ఏటా 5 శాతం ఉంటుంది. ఎందుకంటే, ఈ దేశంలో వ్యవసాయం ప్రైవేటురంగంలో ఉంది, అత్యధిక సేవలు ప్రైవేటురంగంలో ఉన్నాయి, తయారీరంగంలోనూ ప్రైవేటు వాటాయే ఎక్కువ. దేశ జనాభాలో ఇంకా 13శాతం విద్యుత్ వినియోగానికి దూరంగానే ఉన్నారు. మ్యూనిచ్‌లో ప్రధానమంత్రి భారతదేశంలోని ప్రతీ గ్రామానికీ విద్యుత్ అందుబాటులోకి తెచ్చామని ప్రకటించిన నాడే మరో విచిత్రం జరిగింది. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థిగా ఉన్న ద్రౌపది ముర్ము స్వగ్రామానికి విద్యుత్ సమకూర్చేందుకు అధికారులు అప్పుడు తీగలు వేస్తున్నట్టు ఆ రోజే మీడియాలో వార్తలూ చిత్రాలూ వచ్చాయి. దేశంలోని చాలా గ్రామాలకు, గూడేలకు విద్యుత్ ఇంకా చేరవలసి ఉందని గుర్తించడం లేదు. ఇలా నిజాలను దాచి ఏం వెలగబెట్టారన్న దానికి సమాధానం రావడం లేదు. నిజంగానే అభివృద్ధి ఎజెండా ఉంటే ఇవన్నీ చేసి చూపాలి.

# జూలై 19..."పెద్దమనుషుల ఒప్పందం" కుదిరిన దినం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యం

ఫజల్ అలీ కమిషన్ నివేదిక ప్రాతిపదికగా, తెలంగాణ, విశాలాంధ్ర వాద నేతల చర్చోప చర్చలు అనుమానాలు సందేహాలు నివృత్తి అనంతరం జూలై 19న పెద్దమనుషుల ఒప్పందం కుదిరింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు అనుకూలంగా మారింది. ఈ నేపధ్యంలోకి వెళితే...ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బ్రిటిష పరిపాలనా కాలంలో, మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేది. తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నిటినీ ప్రెసిడెన్సీ నుండి విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని కోరుతూ తెలుగు వారు ఉద్యమించారు. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షతో ఉచ్ఛస్థాయికి చేరిన ఈ ఉద్యమం ఆయన మరణం తర్వాతనే సఫలీకృతమైంది. 1953 అక్టోబరు 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రెసిడెన్సీ లోని తెలుగు భాష మాట్లాడే ప్రజలున్న భూభాగాన్ని వేరుచేసి దీన్ని ఏర్పరచారు.

1953 డిసెంబరులో సయ్యద్ ఫజల్ ఆలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషను ఏర్పాటయింది. 1955 సెప్టెంబర్ 30 న తన నివేదిక సమర్పించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కమిషను సమర్ధించింది.

మరాఠీ మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్ర లోను, కన్నడం మాట్లాడే ప్రాంతాలను కర్ణాటక లోను కలిపి తెలుగు మాట్లాడే ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని సూచించింది. అయితే ఐదు సంవత్సరాల తరువాత రాష్ట్ర శాసనసభలో మూడింట రెండు వంతులు సభ్యులు ఒప్పుకుంటే, ఆంధ్రతో విలీనం చెయ్యవచ్చని కూడా సూచించింది. కమిషను సూచనలను ఆహ్వానించి, ప్రత్యేక రాష్ట్ర వాదనను సమర్ధించిన వారిలో కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి ప్రముఖులు. హైదరాబాదు శాసనసభలో అధిక శాతం సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌ను సమర్ధించారు. శాసనసభలో ఈ విషయంపై చర్చ జరిగినపుడు, 103 మంది సభ్యులు ఆంధ్ర ప్రదేశ్‌కు మద్దతు తెలుపగా, 29 మంది మాత్రమే వ్యతిరేకించారు. 15 మంది తటస్థంగా ఉండి పోయారు. ఆంధ్ర ప్రదేశ్‌ను సమర్ధించిన ప్రముఖ నాయకులలో అప్పటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణా రావు, మాడపాటి హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ మొదలైనవారు ఉన్నారు. దీని నివేదికపై తెలంగాణ, విశాలాంధ్ర వాదులు తమతమ వాదనలను తీవ్రతరం చేసారు. కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రతిస్పందిస్తూ, హైదరాబాదు శాసనసభకు రాజీనామా చేసి, ఈ విషయంపై ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. కాంగ్రెసు అధిష్ఠానం కూడా ఆంధ్ర ప్రదేశ్‌నే సమర్ధించి, ఆంధ్ర, తెలంగాణ నాయకులను తమ విభేదాలను పరిష్కరించు కొమ్మని ఒత్తిడి చేసింది. అయితే తెలంగాణ నాయకులకు తమ ప్రాంత అభివృద్ధిపై కొన్ని సందేహాలు ఉండేవి. అధిక రెవిన్యూ ఆదాయం గల తమ ప్రాంతం, అదే నిష్పత్తిలో అభివృద్ధికి నోచుకోదేమోనన్న భయం వారికి కలిగింది. ఇటువంటి ఇతర సందేహాల నివృత్తికై అన్ని ప్రాంతాల కాంగ్రెసు నాయకులు కలిసి 1956 ఫిబ్రవరి 20 న ఢిల్లీలో సమావేశమయ్యారు.

తెలంగాణ తరపున బూరుగుల రామకృష్ణా రావు, కె.వి.రంగారెడ్డి (మర్రి చెన్నారెడ్డికి మామ. ఆయన పేరిటే 1978 లో చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రంగారెడ్డి జిల్లా ఏర్పాటయింది.), మర్రి చెన్నారెడ్డి, జె.వి.నర్సింగ్ రావు పాల్గొనగా, ఆంధ్ర తరపున బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, అల్లూరి సత్యనారాయణ రాజు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ విధంగా అనేక చర్చలు, సంప్రదింపుల అనంతరం 1956 జూలై 19 న వారి మధ్య పెద్దమనుషుల ఒప్పందం కుదిరిందిబీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమైంది. 1956 నవంబర్ 1న అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించింది. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.

పెద్ద మనుషుల ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఇవి: కనీసం ఐదేళ్ళపాటు, ప్రాంతాల వారీ రెవిన్యూ వసూళ్ళకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి




కార్యక్రమాలపై ఖర్చు పెట్టాలి. తెలంగాణ ప్రాంతం నుండి వచ్చే మిగులు ఆదాయాన్ని ఆ ప్రాంతపు అభివృద్ధికే కేటాయించాలి.

తెలంగాణలో విద్యాసంస్థలను అభివృద్ధి చెయ్యాలి. స్థానిక విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషనులు ఇవ్వాలి. సివిలు సర్వీసులకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు నియామకాలు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి. ఐదేళ్ళ పాటు పాలనా వ్యవస్థలోను, న్యాయ విభాగం లోను ఉర్దూ వినియోగం కొనసాగాలి. రాష్ట్ర మంత్రివర్గంలో నిష్పత్తి ప్రకారం సభ్యులు ఉండాలి. ముఖ్యమంత్రి కోస్తా, రాయలసీమ నుండి ఉంటే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ నుండి, ముఖ్యమంత్రి తెలంగాణ వ్యక్తి అయితే ఉప ముఖ్యమంత్రి ఇతర ప్రాంతాల నుండి ఉండాలి. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తెలంగాణ అభివృద్ధి మండలికి ఉండాలి. మండలి సభ్యులు తెలంగాణ ప్రాంతం నుండి ఎన్నికైన శాసన సభ్యులు ఉండాలి.

తెలంగాణలో మధ్యపాన నిషేధాన్ని తెలంగాణ శాసనసభ్యులు కోరిన విధంగా అమలు చెయ్యాలి.

తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాల్లో చేరేందుకు ఆ ప్రాంతంలో కనీసం 12 ఏళ్ళపాటు నివసించి ఉండాలని నిబంధన రూపొందించాలి.

కాబినెట్ మంత్రులలో 40 శాతం తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే ఉండాలి. ఆ ఒప్పందం తరువాత తెలంగాణ నాయకులలో ఉన్న సందేహాలు తొలగి, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

ఆ ఒప్పందాన్ననుసరించి 1956 నవంబర్ 1 న ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.

అయితే ఒప్పందం అమలులో ఆంధ్ర నాయకులు చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. విలీనానికి మరొక మార్గం కనిపించక పోవటంతో ఒప్పందం చేసుకున్నారే తప్ప, ఆ ఒప్పందం అమలుకు ఆసక్తి చూపలేదు. అసలు రాష్ట్ర ఆవిర్భావానికి ముందే ఒప్పందాల ఉల్లంఘన మొదలైంది.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణకు విస్తృతమైన అధికారాలుగల ప్రాంతీయ మండలి ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఆ కమిటీ కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగలదు. తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు తగ్గట్లు విధానాలు తయారుచేసే అధికారాలు దీనికి లేవు. తెలంగాణకు సంబంధించిన హక్కుల ఉల్లంఘన మొదటిదిగా ఇలా మొదలైంది. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి ఆంధ్రకు చెందిన వ్యక్తి అయినప్పుడు తెలంగాణ వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. అయితే, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి తెలంగాణ వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటానికి నిరాకరించారు.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 1962 వరకు తెలంగాణ ప్రాంతానికి విడిగా కాంగ్రెస్ కమిటీ ఉండాలి. కానీ 1957లోనే తెలంగాణకు ఉన్న కాంగ్రెస్ కమిటీనికి రద్దుచేసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేశారు. దాంతో తెలంగాణ నుంచి నాయకత్వం ఎదిగే అవకాశం లేకుండా పోయింది.

సాగునీటి విషయంలో తెలంగాణ వెనుకబడి ఉన్నా రెండో పంచవర్ష ప్రణాళిక (1961–66) కాలంలో ఆంధ్ర ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలకు రూ.93.67 కోట్లు ఖర్చు చేయగా తెలంగాణలో కేవలం రూ.56.76 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దేవునూరు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను పూర్తిగా రద్దుచేసింది. పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులలో తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. ఆంధ్రలో అవసరానికి మించి ఉద్యోగులు ఉన్నారని ముల్కీ నియమాలకు విరుద్ధంగా వారిని తెలంగాణకు కేటాయించారు. స్థానికంగా అర్హులైన అభ్యర్థులు లేరన్న నెపంతో చాలామందిని స్థానికేతరులను నియమించారు. ఒకానొక సందర్భంలో 2500 మంది ఆంధ్ర ప్రాంతం వారిని తెలంగాణలో ఉపాధ్యాయులుగా నియమించారు.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర, కేంద్ర, సాధారణ పరిపాలనా వ్యయానికి అయ్యే ఖర్చును ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు నిష్పత్తి ప్రకారం భరించాలి. ఈ ఖర్చు పోగా తెలంగాణ ఆదాయంలో మిగులును ఈ ప్రాంత అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి. అయితే ఆంధ్ర పాలకులు తెలంగాణ మిగులు నిధులను తెలంగాణ కోసం ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేశారు. పై విధంగా తెలంగాణ రక్షణల ఉల్లంఘన కారణంగా తెలంగాణ మనుగడ, అస్తిత్వం సంక్షోభంలో పడి 1969 తెలంగాణ ఉద్యమానికి దారితీసింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## రంగారెడ్డిలో ఆశావర్కర్ల ధర్నా

రంగారెడ్డి,జూలై18: ప్రతినెలా కనీస వేతనం చెల్లింపుతో పాటు మరో 13 డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ఆశా వర్కర్లు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. తమ డిమాండ్ లను పరిష్కరించాలని డ ఆఓఊక్ష స్వరాజ్యలక్ష్మికి ఇవాళ వినతి పత్రం సమర్పించారు. 'చెట్టు మీద కొంగ కేసీఆర్ దొంగ, వద్దురా వద్దురా కేసీఆర్ పాలన, ప్రభుత్వ వైఖరి నశించాలి' అంటూ నినాదాలు చేశారు.

## మధ్యప్రదేశ్‌లో
# ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మధ్యప్రదేశ్ మంత్రి నరోత్తమ్ మిశ్రా తెలిపారు. ఇండోర్ నుంచి పూణె వెళ్తున్న బస్సు.. ధార్ జిల్లాలోని ఖల్‌ఘాట్ సంజత్ సేతు వద్ద ఉన్న లోయలో పడింది. ధార్‌లోని ఖాల్‌ఘాట్‌లో అదుపుతప్పి బస్సు నదిలో పడిపోయింది. ఆ వంతెన చాలా పాతది కావడంతో బస్సు అదుపు తప్పి రెయిలింగ్‌పై పడగానే ఆ రెయిలింగ్ కూడా కూలిపోయింది. ముఖ్యమంత్రి శివ్‌రాజ్ సింగ్ చౌహాన్ సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అధికారులు స్పాట్‌కు వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ రోడ్డు



ఈ ఘటనలో 12 మంది దుర్మరణం పాలయ్యారు. 15 మందిని రెస్క్యూ టీమ్ రక్షించింది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నట్లు తెలిసింది. వీరిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. మిగిలిన వారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇండోర్ నుంచి పుణె వెళ్తుండగా ఘటన జరిగింది. ఉదయం 10.45 నిమిషాల సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా ఈ దుర్ఘటనపై స్పందిస్తూ.. ప్రస్తుతానికి 15 మందిని ప్రాణాలతో కాపాడగలిగామని చెప్పారు.బ్రిడ్జి మీదకు బస్సు రాగానే ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసేందుకు బస్సు డ్రైవర్ ప్రయత్నించాడని.. ఆ క్రమంలోనే బస్సు అదుపు తప్పి వంతెనపై నుంచి నదిలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. ఇండోర్, ధార్ నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటన గురించి తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. మహారాష్ట్ర రాష్ట్ర రవాణా శాఖకు చెందిన బస్సుగా పోలీసులు గుర్తించారు. ఇండోర్ నుంచి మహారాష్ట్రకు అనుసంధానంగా ఉంటుంది. ఇండోర్‌కు సుమారు 80 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సంజయ్ సేతు వంతెన ధార్-ఖర్‌గోన్ జిల్లాలకు మధ్య సరిహద్దుగా ఉంది. ఈ బ్రిడ్జిలో సగ భాగం ధార్ జిల్లాలో, మరో సగ భాగం ఖర్‌గోన్ జిల్లాలో ఉంది. ఖర్‌గోన్ కలెక్టర, ఎస్పీ స్పాట్‌కు చేరుకున్నారు. ఉదయం 9 నుంచి 9.15 సమయంలో ప్రయాణికులు బ్రేక్‌ఫాస్ట్, టీ నిమిత్తం ఇదే బస్సును డ్రైవర్ ఖాల్‌గాట్‌కు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక హోటల్ దగ్గర పావు గంట సేపు ఆపినట్లు ఆ హోటల్ యజమాని తెలిపాడు. ఆ సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికుల్లో 12 నుంచి 15 మంది వరకూ బస్సు దిగి టీలు, టిఫిన్లు పూర్తి చేశారని మిగిలిన వారు బస్సులోనే కూర్చున్నారని చెప్పాడు. ఆ సమయంలో బస్సులో ఎంత మంది ఉన్నారో కచ్చితంగా చెప్పలేనని, కానీ 30 నుంచి 35 మంది వరకూ టిఫిన్‌కు దిగకుండా బస్సులోనే ఉండి ఉండవచ్చని చెప్పుకొచ్చాడు.

# కలవరపెడుతుంది

మొదటిపేజీ తరువాయి..

సంగతి తెలిసిందే. సదరు వ్యక్తి యూఏఈలో మంకీపాక్స్ సోకిన వ్యక్తితో సన్నిహితంగా మెలగడంతో ఈ వైరస్ బారినపడ్డారు. అయితే, తాజాగా కన్నూరు జిల్లాకు చెందిన 31 ఏళ్ల వ్యక్తిలో మంకీపాక్స్ బయటపడటం గమనార్హం. ప్రస్తుతం అతడికి కన్నూరు జిల్లా పరియారం వైద్య కళాశాలలో చికిత్స అందిస్తున్నారు. అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని.. ఆ వ్యక్తితో సన్నిహితంగా మెలిగిన వారిపై దృష్టిపెట్టినట్టు కేరళ ఆరోగ్యమంత్రి వీణా జార్జ్ తెలిపారు. తాజాగా మంకీపాక్స్ బారిన పడిన వ్యక్తి జులై 13న దుబాయి నుంచి బయల్దేరి కర్ణాటకలోని మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగడంతో దక్షిణ కన్నడ జిల్లా అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ముందుజాగ్రత్త చర్యగా ప్రభుత్వ వెన్‌లాక్ ఆస్పత్రిలో 10 ప్రత్యేక పడకలను రిజర్వు చేసి ఉంచారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులందరికీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ఇప్పటివరకు ఒక్క కేసూ నమోదు కాలేదని జిల్లా అధికారి డాక్టర్ జగదీశ్ తెలిపారు.

## రాష్ట్రంలో ఒక కేసు
# నమోదు కాలేదు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటివరకు దాదాపు 60కిపైగా దేశాల్లో 12 వేల దాకా కేసులు నమోదయ్యాయని, మన దేశంలో కేరళలో మాత్రమే ఒక కేసు నమోదైందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటివరకూ ఒక కేసు కూడా నమోదుకాలేదని, కనీసం అనుమానిత లక్షణాలతో ఉన్నవారు కూడా ఎవరూ లేరని వివరించారు. అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల వైద్యారోగ్యశాఖ పూర్తి అప్రమత్తంగా ఉన్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వివిధ దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో మంకీపాక్స్ కేసుల పెరుగుదలను గమనిస్తూ, డబ్ల్యూహెచ్‌వో, ఐసీఎంఆర్ మార్గదర్శకాలను పాటిస్తున్నట్టు చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం గాంధీ దవాఖానలో ప్రత్యేకంగా ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తారని, పాజిటివ్ వస్తే నిర్ధారణ కోసం నమూనాలను పుణెలోని ల్యాబ్‌కు పంపుతారని పేర్కొన్నారు. అనుమానిత కేసులు, బాధితులకు ఎవరూ లేరని వివరించారు.అయినప్పటికీ ఈ వ్యాధి పట్ల వైద్యారోగ్యశాఖ పూర్తి అప్రమత్తంగా ఉన్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వివిధ దేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో మంకీపాక్స్ కేసుల పెరుగుదలను గమనిస్తూ, డబ్ల్యూహెచ్‌వో, ఐసీఎంఆర్ మార్గదర్శకాలను పాటిస్తున్నట్టు చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం గాంధీ దవాఖానలో ప్రత్యేకంగా ల్యాబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తారని, పాజిటివ్ వస్తే నిర్ధారణ కోసం నమూనాలను పుణెలోని ల్యాబ్‌కు పంపుతారని పేర్కొన్నారు. అనుమానిత కేసులు, బాధితులకు చికిత్స అందించేందుకు ఫీవర్ హాస్పిటల్‌ను నోడల్ సెంటర్‌గా ఎంపికచేసినట్టు చెప్పారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు.మంకీపాక్స్ లక్షణాలు, పరీక్షలు, చికిత్స విధానంపై వైద్యులందరూ అవగాహన పెంచుకోవాలని, క్షేత్రస్థాయి సిబ్బందికీ అవగాహన కల్పించాలని సూచించారు. అనుమానిత లక్షణాలు గుర్తించిన వెంటనే బాధితుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపాలన్నారు. సీజనల్ వ్యాధులు, మంకీపాక్స్, వ్యాక్సినేషన్, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆరోగ్య వివరాలు, సలహాలు కోసం 040-24651119, 9030227324 నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నదని మంత్రి హరీశ్ హెచ్చరించారు. రానున్న పది రోజులపాటు అన్ని దవాఖానల్లోని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే ఓపీ సమయాన్ని పెంచి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని దవాఖానల్లోని సూపరింటెండెంట్లు ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ చిన్న చిన్న సమస్యలను వెంటనే



పరిష్కరించుకోవాలని, రోగులకు మంచి వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్లు 24 గంటలూ పనిచేయాలని, ఫలితాలను వీలైనంత వేగంగా ఇచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని దవాఖానల్లో రోగులకు మంచి డైట్ అందించడంతోపాటు శానిటేషన్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని, కొత్త డైట్ మెనూను ప్రతి దవాఖానలో ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దవాఖానల్లో అందుబాటులో ఉండే మందుల సంఖ్యను 843కు పెంచుకొన్నందున బయటి మందులు రాయకుండా చూసుకోవాలని సూపరింటెండెంట్లకు సూచించారు. పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నందున ప్రికాషన్ డోస్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కరోనా వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకొని 6 నెలలు దాటిన వయోజనులందరికీ బూస్టర్ డోసు అందించాలని మంత్రి హరీశ్ ఆదేశించారు.

## ఎమ్మెల్యే సీతక్క
# పొరపాటు

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థి యశ్వంత్ సిన్హా కు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. మొదటి ప్రాధాన్యత ఓటును సీతక్క ముర్మూకు ఓటు వేసుకుంది. ఇంకా బ్యాలెట్ లో సీతక్క ఓటు వేయలేదు. ఆర్వోతో ఆమె డిస్కస్ చేస్తున్నారు. కొత్త బ్యాలెట్ పత్రం కోసం అభ్యర్థిస్తున్నారు. ఫైనల్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. అయితే సీతక్క పొరపాటున మొదటి ప్రాధాన్యతా ఓటును ముర్మూకి వేశారా? లేదంటే కావాలనే అణగారిన వర్గాలకు చెందిన మహిళ అనే సానుభూతితో ఓటేశారా? అని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఓటు వేసి బయటకు వచ్చిన అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ.. తను పెన్సిల్ అనుకొని బ్యాలెట్ పైన గీయడంతో మార్కు పడిపోయిందన్నారు. అందుకోసం ప్రత్యేకంగా బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని అడిగానన్నారు. కొత్త బ్యాలెట్ పేపర్ ఇవ్వలేదని.. దీంతో మళ్లీ అదే బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసి వచ్చానని.. ఎన్నికల కమిషన్ ఎలా పరిగణిస్తుందో చూడాలని పేర్కొన్నారు. శాసనసభలోని కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అధికార, విపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా ఓటువేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క వంతు వచ్చింది. ఎన్నికల అధికారులు ఇచ్చిన బ్యాలెట్‌పేపర్‌పై ఎన్డీఏ అభ్యర్థికి టిక్ చేశారు. గ్రహించిన ఆమె తాను పొరపాటున ఓటు వేశానని, మరో బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని ప్రిసైడింగ్ అధికారులను కోరారు. అయితే నిబంధనల ప్రకారం మరో బ్యాలెట్ పేపర్ ఇవ్వలేమని అధికారులు చెప్పారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ పేపర్‌ను డ్రాప్ బాక్స్‌లో వేయకుండా అక్కడినుంచి వెళ్లిపోయారు. అధికారుల తుది నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు.

## గోదావరికి క్రమంగా వరద తగ్గుముఖం

**తేరుకుంటున్న పలు ప్రాంతాలు**
**వానలు తగ్గుముఖంతో నష్ట నివారణలో రైతులు**
**పంటచేల్లో నీటిని తొలగించే పనిలో అన్నదాతలు**

ములుగు,జూలై18: వారం రోజులుగా ఉధృతంగా ప్రవహించిన గోదావరి క్రమంగా తగ్గుతూ వస్తోంది. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో నెమ్మదించింది. గోదావరితో పాటు ఉప్పొంగి ప్రవహించిన వాగులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం (సరస్వతి) బ్యారేజీలోకి శనివారం 81,126 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ఆదివారం 6,618 క్యూసెక్కులకు పడిపోయింది. 66 గేట్లను ఎత్తి అంతే మేరకు నీటిని విడుదల చేస్తున్నారు. బ్యారేజీ నీటి మట్టం 108.40 మీటర్లుగా ఉంది. అన్నారం బ్యారేజీ ఇన్‌ఎ÷-లోతో పాటు కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రాణహిత నుంచి 9,22,602 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వచ్చి కలుస్తుండటంతో గోదావరి 11.95 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీకి.. ప్రాణహిత, అన్నారం బ్యారేజీ ఇన్‌ఫ్లో కలిపి 9,28,410 క్యూసెక్కులు వస్తోంది. బ్యారేజీ 85 గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు విడుదల చేస్తుండగా నీటి మట్టం 96.70 మీటర్లు నమోదైంది. తుపాకులగూడెం (సమ్మక్క సాగర్) బ్యారేజీకి 9,25,400 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వచ్చి చేరుతుండగా 59గేట్లను ఎత్తి మొత్తం దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 83.05మీటర్ల ఎత్తులో ఉంది. ఏటూరునాగారం



మండలం రామన్నగూడెం పుష్కఘాట్ వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది.గోదావరి మహోగ్రరూపం నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి వారధిపై మూడు రోజులుగా నిలిపేసిన రాకపోకలను ఆదివారం పునరుద్ధరించారు. భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో సెక్షన్ 144ను ఉపసంహరించినట్లు కలెక్టర్ అనుదీప్ వెల్లడించారు. గోదావరి తుది ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తోందని, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చర్ల మండలంలో ముంపు ప్రాంతాల ప్రజలకు నిత్యావసర సరుకులను ఆర్మీ హెలికాప్టర్ ద్వారా పంపారు. మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం చిరు జల్లుల నుంచి మోస్తరు వర్షం కురిసింది. కరీంనగర్ జిల్లాలో 9.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చొప్పదండి మండలంలో 1.84 సెంటీమీటర్ల వర్షం కురిసింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలో 2.14 సెం.మీ., మల్యాలలో 1.32 సెం.మీ. జగిత్యాలలో 1.02 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 5.7 మి.మీ., పెద్దపల్లి జిల్లాలో 9.2 మి.మీ., మంచిర్యాల జిల్లాలో 3.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం మోస్తరు వర్షం కురిసింది. ఎగువన వర్షాలతో ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తోంది. బెజ్జూరు మండలంలోని పరీవాహక గ్రామాలు మునిగాయి. లింగాపూర్‌లో 2.55 సెం.మీ. వర్షం కురిసింది. శనివారం రాత్రి నుంచి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జల్లులు పడ్డాయి. పెనుబల్లి మండలంలో 2.04 సెం.మీ., కల్లూరులో 1.90 సెం.మీ. వర్షపాతం నమోదైంది. మిగిలిన ప్రాంతాల్లోనూ చిరుజల్లులు కురిశాయి. ఒడిసా తీర పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ఒడిసా-పశ్చిమ బెంగాల్ తీరంలో కొనసాగినట్టు హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అల్ప పీడనం ప్రభావంతో సోమవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడేంలో అత్యధికంగా 110 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో వానలు తగ్గుముఖం పట్టడంతో.. నీట మునిగిన తమ పంటల నష్ట నివారణకు రైతన్నలు సిద్ధమయ్యారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని పంటచేల నుంచి నీటిని తొలగించే పనిలో బిజీ అయ్యారు. పత్తి, సోయా, మొక్కజొన్న ఎక్కువ రోజులు మునక వేయడం వల్ల మొలకలు మురిగిపోతున్నాయి. లేత మొలకలు, నెల రోజుల దశలో ఉన్న పంటలన్నీ అధిక తేమకు తట్టుకోలేక దెబ్బతింటున్నాయి. దెబ్బతిన్న పెసర్లు, మినుములు, సోయా వంటి పంటలు కోలుకోవడం కష్టమే. అధిక వర్షాలు, వరదలతో దెబ్బతిన్న లక్షల ఎకరాల పంటల్లో చాలా వరకు సాధారణ స్థితికి రావని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో సాగైన పంటలు నెలలోపువే కావడంతో వాటికి తీవ్రనష్టం వాటిల్లుతోంది. బాగా దెబ్బతిన పంటలను తిరిగి దున్ని.. మళ్లీ విత్తనాలను వేసుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో సాధారణ పంటల్లో పత్తి, మక్కలు మాత్రమే మళ్లీ వేసుకునే అవకాశం ఉందంటున్నారు. పెసర్లు, మినుములు, సోయా పంటలు దెబ్బతింటే, వాటిని పూర్తిగా తొలగించాలంటున్నారు. వాటి స్థానంలో జొన్నలు, సజ్జలు, ఇతర మిల్లెట్స్, నూనె గింజలను పండించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# రూపాలు మార్చారు... శాస్త్రోక్తంగా పూజల్లేవు

మొదటిపేజీ తరువాయి..

సరిగ్గా పూజలు చేయడం లేదని, ప్రతీ ఏడాది మొక్కుబడిగా పూజలు నిర్వహిస్తున్నారని ఆక్షేపించారు. భక్తుల సంతోషం కోసం పూజలు అందుకుంటున్నా. కానీ ఇష్టపూర్వకంగా పూజలు అందుకోలేకపోతున్నా. ఈ విషయం ప్రతీ ఏడాది నా నోటితో చెప్పించాలనుకుంటున్నారు. పూజల విషయంలో సంతోషంగా లేనని చెప్పినా... మారడం లేదు. నా బిడ్డలే కదా అని కడుపులో పెట్టుకుంటున్నా. గర్భాలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించాలి. మొక్కుబడిగా కాకుండా



పూజలు సక్రమంగా చేయాలని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర వైభవంగా జరుగుతున్నది. అమ్మవారి బోనాల కార్యక్రమంలో భాగంగా ఆలయంలో రంగం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. తన భక్తులను ఎలాంటి ఆపద లేకుండా చూసుకుంటానని, కంటతడి పెట్టకుండా పూజలు చేయాలని, కోరుకున్నది తప్పక నెరవేరుతుందని భవిష్యవాణి చెప్పారు. గర్భిణులకు, బాలింతలకు ఎటువంటి బాధలు రానివ్వనని అమ్మవారి వాక్కుగా చెప్పారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి ఆషాఢ బోనాల జాతర సందర్భంగా రెండోరోజు సోమవారం రంగం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి విగ్రహానికి భక్తులు అడ్డుగా నిలబడవద్దని సూచించారు. అమ్మవారికి పూజలు మొక్కుబడిగా చేస్తున్నారని అన్నారు. సంతోషంగా పూజ చేస్తున్నానంటున్నారు... మీ హృదయం మీద చేయి పెట్టి ఎంత సంతోషంగా చేస్తున్నారో చెప్పండి... నాకు పూజలు అందుతున్నాయో లేదో మీరే చెప్పండి.. ప్రతి ఏటా నా నోటితో చెప్పిస్తున్నారు. నా గుడిలో పూజలు సరిగా జరపడం లేదు.. మీరు గర్భాలయంలో శాస్త్రబద్ధంగా పూజాలు చేయండి.మొక్కుబడిగా చేయకండి., ప్రతి ఏడూ నాకు ఆటంకమే చేస్తున్నారు. ఎన్ని రూపాల్లో నన్ను మారుస్తారు.. మీకు నచ్చినట్టు నన్ను మారుస్తారా? నేను మీ హృదయాల్లో చేరి పలుకు వినిపిస్తున్నా.. మీరు పెడదోవ పడుతున్నారు. స్థిరమైన రూపంలో నేను కొలువుదీరాలి అనుకుంటున్నా.., నా రూపాన్ని స్థిరంగా నిలపండి. మీ కళ్లు తెరిపించడానికే నేను కుంభ వర్షాలు కురిపిస్తున్నాను.. నా ఆగ్రహం తట్టుకోలేరనే గోరంత చూపుతున్నాను.. కొండంత తెచ్చుకుంటున్నా.. నాకు గోరంత పెడుతున్నారు.' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. స్థిరమైన రూపంలో నేను కొలువుదీరాలని అనుకుంటున్నా. నా రూపాన్ని స్థిరంగా నిలపండి. మీరేంటి నాకు చేసేది.. నేను తెచ్చుకున్నదే కదా. దొంగలు దోచినట్లుగా నా నుంచే మీరు కాజేస్తున్నారు. నా విగ్రహ ప్రతిష్ఠను ఏడాదిలోపు నాకు స్థిరంగా చేయండి. ఎటువంటి ఆపద లేకుండా మిమ్మల్ని బాగా చూసుకుంటా. మీరు కోరుకున్నది తప్పక నెరవేరుతుంది. కంటతడి పెట్టకుండా నాకు పూజలు చేయండి. మీరు ఎన్ని తప్పులు చేసినా నా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నా. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి రానివ్వను' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. కాగా, రంగం కార్యక్రమం నేపథ్యంలో మహంకాళి ఆలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం నిలిపివేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. మొండా మార్కెట్ డివిజన్ ఆదయ్య నగర్ కమాన్ వద్ద ఫలహారం బండిని మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. కమాన్ వద్ద నుంచి సిటీ లైట్, బాటా మీదుగా మహంకాళి దేవాలయం వరకు చేరుకున్నది.ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పూణే కళాకారుల ధోల్ తాషా పాఠక్ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డ్యాన్స్, శ్రీనివాస్ గౌడ్ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చండి

### వీసీని ఆదేశించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
### బాసర ఐఐఐటీ సమస్యలపై మంత్రి కీలక సమీక్ష

ఆదిలాబాద్: బాసర ఆర్జీయూకేటీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఇంఛార్జి వీసీ వెంకటరమణను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆర్జీయూకేటీ ఇంఛార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ.. మంత్రితో భేటీ అయ్యారు. ఆర్జీయూకేటీలోని వివిధ సమస్యలపై చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.
విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అవసరమైన



నిధులను ఇప్పటికే మంజూరు చేశామని తెలిపారు. బోధన, భోజన, వసతి పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా.. విద్యార్థుల డిమాండ్లకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అధికారులు తీసుకునే చర్యలకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు.
బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీలో నెలకొన్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. అక్కడి సమస్యలను ఎన్టీవీ వెలుగులోకి తెచ్చింది. ఈ సమస్యలు పరిష్కరించాలంటూ గత నెలలో సుమారు వారం రోజుల పాటు స్టూడెంట్స్ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వివిధ పార్టీలు విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికాయి. విద్యార్థులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. స్వయంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులకు హామీ ఇవ్వడంతో స్టూడెంట్స్ ఆందోళన విరమించారు.
ఇదంతా అయిపోయాక మళ్ళీ బాసర ఐఐఐటీ వార్తల్లోకి వచ్చింది. ఈసారి కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో అక్కడ ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం అయింది. ఇది ముగిశాక అక్కడ రెగ్యులర్ వీసీ స్థానంలో ఇన్‌చార్జ్ వీసీని నియమించింది ప్రభుత్వం. దీనిపై విద్యార్థిలోకం భగ్గుమంది. విద్యార్థులు నిరసనకు దిగారు. తాము కోరుకున్నది ఇన్‌చార్జ్ వీసీ కోసం కాదని రెగ్యులర్ పీసీ కోసమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనిఫామ్స్, మెస్ కాంట్రాక్ట్ రద్దు, ల్యాప్‌టాప్‌లు, ఛాన్సలర్‌ల భర్తీ వంటి ప్రధాన డిమాండ్‌లు పరిష్కారం కాలేదని, అవి పరిష్కారం అయ్యేందుకు ఈ నెల 24వ తేది వరకు గడువు విధించారు. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే 25వ తేదీ నుంచి పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని విద్యార్థులు వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉంటే.. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ ముందు వైఎస్ ఆర్ టీపీ నాయకులు ధర్నాకు దిగారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్ళే క్రమంలో ప్రధాన గేటు వద్ద నాయకులను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు..దీంతో గేటు ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు విద్యార్థి సంఘ నేతలను అరెస్ట్ చేశారు. ఈక్రమంలో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది.

## పత్రికా వ్యాసాల సంకలనం 'సాధన'ను ఆవిష్కరించిన కేసీఆర్

హైదరాబాద్,జూలై18: రోడ్లు, భవనాల శాఖ రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రూపొందించిన పత్రికా వ్యాసాల సంకలనం 'సాధన' పుస్తకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ఉదయం హనుమకొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ పుస్తకంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విశ్లేషించిన తీరు గొప్పగా ఉందన్నారు. ఇలాంటి మరెన్నో పుస్తకాలను రచించాలని మెట్టు శ్రీనివాస్‌ను అభినందించారు. పుస్తక రచయిత, టీఎస్ఆర్డీసీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక అంశాలతోపాటు రాష్ట్రంలో ఉత్పత్తి అయిన సంపదను ప్రజలనే కేంద్రబిందువుగా చేసుకొని పంపిణీ చేస్తూ అమలవుతున్న విధానాలను ప్రజలకు చేరువ చేయడమే ఈ సాధన పుస్తక ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు నివాసంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, బండా ప్రకాష్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే వొడితెల సతీష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చైర్మన్లు సుధీర్ కుమార్, గండ్ర జ్యోతి, కార్పొరేషన్ల చైర్మన్లు బండా శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుడా చైర్మన్ సుందర రాజు, మారినేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటరెడ్డి రాజిరెడ్డి మృతి

**పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్**



**రఘునాథపల్లి జూలై 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో పెంటరెడ్డి రాజిరెడ్డి మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, కొండబోయిన అశో,క్ మాలోతు శ్రీనాద్రి, యం. పల్లా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న శ్రీమద్దేవి భాగవత సప్తాహం

**జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):** బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ చే స్థానిక వైశ్య భవన్లో జరుగుతున్న శ్రీమద్దేవి భాగవత సప్తాహం ఈ రోజు 5వ రోజుకు చేరింది.






శ్రీమద్దేవి భాగవతం లోని అనేక ఘట్టాలను విషశర్మ ఎంతో హృద్యంగా చెబుతుంటే, మాతలు, భక్తులు తన్మయత్వంతో వింటున్నారు. 9 రోజుల పాటు రోజుకు రెండు పూటలా జరుగుతున్న ఈ కార్యక్రమం అనంతరం నిర్వాహకులు పూటకు ఒకరకం ప్రసాదాన్ని భక్తులకు అందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు అర్వపెల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి సురేశ్, గీతా సత్సంగం కార్యదర్శి పాంపట్టి రవీందర్, కార్యక్రమ నిర్వాహకులు పల్లెర్ల కిషన్, మార రాజేశం, చిటికెశ్వరపు శ్రీదేవి, గంప రజని, నార్ల రజని, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, గీతా సత్సంగం ట్రస్టి సభ్యులు, లక్ష్మి గణేష కార్యవర్గ సభ్యులు, మాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతి బాపూలే అవార్డులు ప్రధానోత్సవం కరపత్ర ఆవిష్కరణ

**జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ చేతుల మీదుగా కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి



చెందుతుందని అప్పుడు ఆ మహనీయులు అంటరాని తనం కుల వ్యవస్థ నిర్మూలన వ్యతిరేకంగా చేసిన కృషికి గాను మరియు సావిత్రిబాయి పూలే బాలికల కోసం మొట్టమొదట పాఠశాలలో ఏర్పరచిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే బాధ్యత ప్రతి బీసీ బిడ్డల పైన ఉన్నది. దీన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జ్యోతిబాపూలే అవార్డులతో సన్మాన కార్యక్రమం ఈ నెలాఖరులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, జగిత్యాల బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గాజులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శిలు ఓరుగంటి భార్గవ్ రామ్, ఆకుల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ సత్యనారాయణ, గడప చంద్రశేఖర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్, బాలే వరుణ్ కుమార్, పెండెం చిన్న గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో రాష్ట్రపతి ఎన్నికకై ఓటు హక్కు ను వినియోగించుకున్న హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్.

## చేనేత పరిరక్షణకు హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు**

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** చేనేత కార్మికులు ఐక్యంగా ఉండి చేనేత పరిశ్రమ పరిరక్షణ, హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. చేనేత కార్మిక సంఘం జనగామ జిల్లా ద్వితీయ మహాసభ సంజయ్ నగర్ లో తౌర్రసత్యం ప్రాంగణంలో కూరపాటి చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలతో చేనేత బతుకులు చితికి పోతున్నాయన్నారు. ప్రచార ఆర్భాటాలతో మభ్యపెడు తున్నారు. తప్ప చేనేతలకు చేసింది ఏమీ లేదన్నారు. వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పాసికంటి లక్ష్మీనర్సయ్య ప్రసంగిస్తూ చేనేత మిత్ర నూలు సబ్సిడీ 40% ప్రతి నెలకు ఒకసారి ఇవ్వాలన్నారు. చేనేత కు చేయూత పథకాలను సక్రమంగా అమలు పరచాలని, చేనేత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రసంగిస్తూ కార్మికుల పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ ప్రసంగిస్తూ జిల్లాలో బలోపేతమైన చేనేత కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. పత్తి ఆధారిత పరిశ్రమ




నిర్మాణం కోసం పోరాడాలన్నారు. మహాసభలో చేనేత కార్మిక సంఘానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మచ్చ బాల నర్సయ్య, అధ్యక్షుడిగా చిటుకుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా కూరపాటి చంద్రమౌ ళి, మంచే అశోక్, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల కుమార్, కార్యదర్శిగా బిల్లు అశోక్, బిల్లు విష్ణు, కోశాధికారిగా బిట్ల రామసుఖం మరో 20 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## కరోనా మహమ్మారి వల్ల చనిపోయిన దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలి

**మండల వ్యాప్తంగా 10 కరోనా బాధిత కుటుంబాలు**

**చిగురుమామిడి జూలై 18 (ప్రజామంటలు):** ప్రపంచ దేశ వ్యాప్తంగా కరోనా మహమ్మారి ఎంతో మంది జీవితాలను కుటుంబాలను బలితీసుకుంది. అసలే దళిత కుటుంబాలు కరోనా మహమ్మారి వచ్చినప్పుడు తమ కుటుంబ సభ్యుల్ని కాపాడుకోవడానికి అప్పులు చేసి హాస్పిటలల్లో చికిత్స అందించిన తమ వారిని కాపాడుకోలేని పరిస్థితి ఎంతోమంది కుటుంబ సభ్యుల్ని కోల్పోవడంతో పిల్లలు అనాథలుగా కుటుంబం మొత్తం నిరాశ్రయులుగా మారిపోయిన పరిస్థితి ఏర్పడింది. సమాజంలో దళిత సామాజిక వర్గానికి రెక్కాడితే డొక్కాడని పరిస్థితి కూలి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్న జీవన నేపథ్యం. చిగురుమామిడి మండలంలో కరోనా వ్యాధితో చనిపోయిన వారు బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మచమల్ల లక్ష్మీ, తల్లా శ్రీనివాస్, కొంకట సంపత్, కొంకట సంపత్, కొంకట సరవ్వ, కొంకట శంకరయ్య, కమల ముదిమానిక్యం, కట్ల పోచయ్య, చిన్న ముల్కనూరు- తలారి కనకయ్య, నవాబుపేట- బోయిని మైసయ్య, సీతారాంపూర్- సారవ్వ, కొంకట సరవ్వ, రామంచ- పైస పోచయ్య, ఉల్లంపల్లి అరపెల్లి చైతన్య, జెరుపోతుల పద్మ, సుంధరగిరి ఎనగందుల సమ్మయ్య లు సెకండ్ వేవ్ కరోనా



మహమ్మారి వల్ల చనిపోయారు .దళితులను సామాజికంగా ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని తమకు వర్తింపజేసి తమ కుటుంబాల్ని ఆదుకోవాలని బాధితులు ప్రభుతాన్ని వేడుకుంటున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** ప్రజలు అందజేసిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి న్యాయం చేకూరుస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పలు విజ్ఞప్తులు స్వీకరించారు. జనగామ మండలం పసరమడ్ల లో 248 సర్వే నెంబర్ లో 4 ఎకరాల 20 గుంటల భూమి ఉందని, పాస్ బుక్ ఇప్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. లింగాల గణపురం మండలం బండ్ల గూడెం విద్యుత్ శాఖ లైన్మెన్ కింద పనిచేస్తున్న హెల్పర్ కొత్తపల్లిలో జాగిళ్ళపురం రమేష్ విధి నిర్వహణలో విద్యుత్ శాఖకు గురై కాళ్లు చేతులు పడిపోయాయని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని తల్లి యశోద విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మండలం మాదారం కు చెందిన గోపగాని రామక్క దరఖాస్తుల అందిస్తూ ఉమ్మడి ఆస్తిని న్యాయపరంగా పంపకాలు చేయడం లేదని తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొడకండ్ల మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జీడి చంద్రకళ తను సంవత్సర కాలంగా కరువు పనులు చేస్తున్న డబ్బులు రావడం లేదని అందువలన పని మానేశానని కుటుంబం గడవడం కష్టం అవుతున్నదని తగు న్యాయం చేయ్యాలని కోరారు. చిల్పూరు మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సులోచన పుర మాని కుటుంబ పరంగా అనుభవిస్తున్న ఆస్తిని న్యాయపరంగా పంచడం లేదని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన చేసి సంబంధిత అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భాస్కరరావు, అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డిఓ మధుమోహన్, డిఆర్డిఏ పిడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్యంపై అధికార యంత్రాంగం పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలి

**జిల్లా కలెక్టర్ జి. రవి**

**రాయికల్ జూలై 18 (ప్రజామంటలు):** గ్రామాల్లో పారిశుధ్యం పై అధికార యంత్రాంగం పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ జి. రవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయికల్ మండలంలోని పలు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించారు. భారీ వర్షాల కారణంగా గ్రామాలలో అపరిశుభ్రత అధికంగా ఉందని, వీటిని తొలగించేందుకు పంచాయతీ అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వరద నీరు అధికంగా రావడం వల్ల వర్షాలు తగ్గిన తర్వాత వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా గుంతలు మురుగునీటి కాలువలు దోమలు ప్రబలకుండా యాంటీ లార్వా స్ప్రే చేయాలని ఆదేశించారు. చెరువు పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎంత మంది జనాలు వచ్చే వారి పరిస్థితి వివరాలను కలెక్టర్ సర్పంచ్ అని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో కూలిపోయిన ఇండ్లను, కుంటలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ దిలీప్ నాయక్, కమిషనర్ సంతోష్, చైర్మన్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## 'క్లౌడ్ బరస్ట్'

(కవిత)

శనారం సీకపడ్డంక
'వొడితల' వారింట
వొద్వని 'ఎత్తిపోత'లతో
తెల్లందాక తెర్పియని
తెలంగాణ 'సంబురం'
హన్మకొండల గట్టుతెగి
భద్రాచలం బైలెల్లితే...
ఐతారం 'అమ్మటాల్ల'కు
తల్కాయకు సర్రునెక్కిన
'ఏటగాడి' ఎచ్చుల టోపీ
బువ్వాల్లకు 'క్లౌడ్ బరస్టు'
బ్రహ్మాండమై 'బద్దలైంది'

**రచన:**
**ఆకుల వేణుగోపాల్ రావు,**
**వేణుగానం**
**జనగామ**



## అర్హులకు దళిత బంధును వర్తింపజేయాలి

**చిగురుమామిడి జూలై 18 ( ప్రజా మంటలు):** దళితబందు పథకం పార్టీలకతీతంగా అర్హులైన నిరుపేద దళితుల కుటుంబాలకు వర్తింపజేయాలని నవాబుపేట గ్రామ బిజెపి పార్టీ బూతు అధ్యక్షులు గూళ్ళ రాజు, మండల నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కోరారు. సోమవారం నవబుపేటలో గుళ్ళ రాజు మాట్లాడుతూ.... దళితబందు లబ్ధిదారుల ఎంపికను అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కాకుండా గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నిరుపేదలైన దళిత కుటుంబాలకు వర్తింప జేయాలని సూచించారు. గ్రామాల్లో తల్లితండ్రులు లేనివారికి, ఇల్లు, వ్యవసాయ భూమి లేనివారికి, దళిత బందు పతకం ఇస్తే వారు బాగుఫడుతారని, ఆర్థికంగా ఉన్నవారికి, ఆదాయ వనరులు ఉన్నవారికి, కార్లు కలిగన ధనవంతులను ఎంపిక చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా తప్పు పడుతున్నామని రాజు అన్నారు. దళితబందు పథకం నిరుపేద దళితుల కోసం ఏర్పాటు చేసిందని కాబట్టి నిరుపేద దళిత వర్గాలకే అది అందాలని డిమాండ్ చేశారు. గ్రామసభల ద్వారా అయినా అర్హులను గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తే బాగుంటుందని రాజు తెలిపారు.



## గెలుపొందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులకు సన్మానం

**జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):** ఆదివారం పెన్షనర్ భవన్ లో జరిగిన



ఎన్నికలలో గెలుపొందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల యూనిట్-2 ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులను జగిత్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యర్యంలో మార్కండేయ దేవాలయములో అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఎన్నికైన అభ్యర్థులు అధ్యక్షులు కరబూజ రవీందర్, కార్యదర్శి కంటే అంజయ్య, కోశాధికారి గంప రాములు, అసోసియేట్ అధ్యక్షులు వైద్య బాల మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గడప రామ స్వామి, కట్లకుంట కిషన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జువ్వాడి రాజేశ్వర్ రావు, ప్రచార కార్యదర్శి పోలుకారు చిన్న రాజయ్య లను పద్మశాలి సేవాసంఘం వీరిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చింత కింది రవిచంద్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి భోగ రాజ్ కుమార్, కోశాధికారి మానపురి శ్రీనివాస్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గుండేటి రవీందర్, పూజారి మేడిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మ మల్లారెడ్డి నాలుగో వర్ధంతి సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో కూతురు హేమలత (లక్ష్మి) అన్నదానం చేయగా పాల్గొన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, సలహాదారుడు వంగ భీమ్ రాజు, మనవరాలు నవనీత, శివాని, మనస్విత, లక్షిత, నరేష్.

## నెల్లుట్ల ప్రీతం రావు ను సన్మానించిన జనగామ అమ్మ ఫౌండేషన్

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నెల్లుట్ల ప్రీతం రావును సోమవారం జనగామలో సన్మానించిన జనగామ అమ్మ ఫౌండేషన్ సన్మానించింది. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ.... నెల్లుట్ల ప్రీతం రావు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో తండ్రి కీ.శే. నెల్లుట్ల నర్సింహారావు ఆలోచన ఆశయంలో జనగామ జిల్లాలో అన్నదానం, విద్యాదానం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నెల్లుట్ల ప్రీతం రావు, జనగామ ప్రజల హృదయాల్లో కొలువై ఉంటున్నారని కొనియాడారు. రాబోయే రోజులలో జనగామ జిల్లాలో కొన్ని స్కూళ్ల లో మౌలిక సదుపాయాలు మార్షల్ ఆర్ట్స్, యోగ, క్రికెట్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఇల్లందుల ప్రవీణ్, తుంగ సతీష్, లకన్ సింగ్ పాల్గొన్నారు.



## పరామర్శ

**ఇబ్రహీంపట్నం జూలై 18 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ కార్యకర్త బండ మీది గంగాధర్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన కోరుట్ల బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ జె.యన్. వెంకట్, మండల అధ్యక్షులు బట్టు జక్రయ్య, దళిత మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, మండలం ప్రధాన కార్యదర్శి రణధీర్, కోటగిరి వెంకటస్వామి, మాలపు శ్రీను, బెజ్జారపు శ్రీను, మరియు వేములకుర్తి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## అనాధలకు, నిరాశ్రయులకు దుస్తుల పంపిణి చేసిన స్కై ఫౌండేషన్

**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** వరసగా కురుస్తున్న వర్షాలతో



హైదరాబాద్ మహానగరంలో ప్రధాన రహదారుల వెంట ఫుట్ పాత్ లపై నివసిస్తున్న అభాగ్యుల పరిస్తితి మరీ దయనీయంగా మారింది. ఓవైపు వానకు నానుతు, చలికి వణుకుతూ దుర్బర పరిస్థితులు అనుభవిస్తున్న వీరికి అండగా నిలిచింది పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్ సంస్థ. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని మెయిన్ రోడ్ల వెంట ఫుట్ పాత్ లపై ఉన్న నిరాశ్రయులకు ఫౌండేషన్ నిర్వాహకులు దుస్తులు, దోమల నుంచి రక్షణకు గాను మచ్చర్ ధాన్ లు, స్వెట్టర్లు, బిస్కెట్, వాటర్ ప్యాకెట్లను అందచేశారు. ప్రభుత్వం స్పందించి వీరిని ఆదుకోవాలని ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని లు కోరారు.



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం దళిత బందు లబ్ధిదారుల జాబితా ఏర్పాటు చేయగా, ఆ జాబితాలో తన పేరు లేదని సోమవారం ఉదయం గ్రామంలో రోడ్డుపై ఆర్టీసీ బస్సుకు అడ్డంగా పడుకుని నిరసన తెలిపిన దళిత నాయకుడు, తలారి శ్రీనివాస్




తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రపతి ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

## జర్నలిస్టు జమీర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రూ. 1 లక్ష సాయం



**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** ఇటీవల వరద ప్రమాదంలో మరణించిన ఎన్ టీవీ జర్నలిస్టు జమీర్ భాయ్ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బాసటగా నిలిచింది. ఈమేరకు జమీర్ ఫ్యామిలీకి కాంగ్రెస్ పార్టీ తరపున పీసీసీ ప్రెసిడెంట్, ఎంపీ రేవంత్ రెడ్డి రూ. 1 లక్ష ఆర్థిక సాయం ప్రకటించినట్లు సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంట రాజు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో భవిష్యత్ కలిగిన జర్నలిస్టు జమీర్ ప్రమాదంలో అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధకరమని అన్నారు. ఆయన కుటుంబసభ్యులకు పార్టీలకతీతంగా సాయం అందించాలని, అండగా నిలవాలని కోరారు.

## ఉజ్జయిని మహంకాళి సేవలో మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ మహంకాళి ఉజ్జయిని బోనాల జాతర కన్నుల పండువగా సాగింది. వేలాది మంది భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి , మాజీ ఎంపీ వీ.హనుమంతరావు లు ఈసందర్భంగా మహంకాళి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. రాష్ట్రంతో పాటు, సనత్ నగర్ ప్రజలను చల్లంగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నట్లు మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.



# సిటీలో కన్నుల పండువగా జరిగిన బోనాల జాతర

**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** సిటీలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఆషాడమాస బోనాల జాతర కన్నుల పండువగా జరిగింది. ఈసందర్భంగా బన్సీలాల్ పేట, అంబర్ పేట డివిజన్ లో జరిగిన బోనాల జాతర జోరుగా, హుషారుగా సాగింది. డివిజన్ లోని నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో బోనాల జాతర



సందర్భంగా వేలాది మంది మహిళలు భక్తిశ్రద్దలతో, సంప్రదాయబద్దంగా నెత్తిన బోనాలు పెట్టుకొని ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మ ఆలయాలకు వెళ్ళారు. ఈసందర్భంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో ఆలయాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. అలాగే వేలాది మంది తొట్టెలతో ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఊరేగింపుగా వెళ్ళారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు



చేసుకోకుండా గాంధీనగర్, అంబర్ పేట పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## జగిత్యాల జిల్లాను ముంపు జిల్లాగా ప్రకటించి

# ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి

**కోరుట్ల / జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాను ముంపు జిల్లా గా ప్రకటించి, నష్టపోయిన అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు. అకాల వర్షాల వల్ల కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన పంటల గురించి వరదల వల్ల దెబ్బతిన్న ఇండ్లు రోడ్లు మరియు చెరువు కట్టల గురించి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు. గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల మా కోరుట్ల నియోజకవర్గం వ్యాప్తంగా అధిక మొత్తంలో పంట నష్టం జరిగినది దీనివల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోతున్నారు. అది కాకుండా పంట పొలాలలో ఇసుక బీట్లు వేశాయి. మరల రైతుల పెట్టుబడి పెట్టి పంట సాగు చేయాలంటే చాలా వరకు ఖర్చులు అవుతాయి. కావున భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన ఒక ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కోరడం జరుగుతుంది. అదే విధంగా కోరుట్ల నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో మరియు కోరుట్ల మెట్టుపల్లి పట్టణాలలో కూడా వర్షాల వలన ఇండ్లు కూలిపోయి, రోడ్డు మీద పడ్డ కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాం. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామాలలో చెరువు కట్టలు తెగి గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కావున చెరువు కట్టలను వెంటనే మరమ్మతులు చేయాలని అదేవిధంగా వర్షాల వలన గ్రామాలలో చాలావరకు రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు చాలా పడుతున్నారు. కావున వీటిని వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాం. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర సీఎం నిన్న ములుగు జిల్లా పర్యటనలో నాలుగు జిల్లాలకు మాత్రమే ముంపు జిల్లాలుగా ప్రకటించారు. ఆ జిల్లాలకు నిధులు కేటాయించారు. కానీ మన జగిత్యాల జిల్లాని ముంపు జిల్లాగా ప్రకటించలేదు అని, జగిత్యాల జిల్లాలో కూడా వరదల వల్ల ప్రజలు చాలా నష్టపోయారు అని, గోదావరి తీర ప్రాంతమైన ఇబ్రహీంపట్నం మండలం మరియు మల్లాపూర్, ధర్మపురి మండలాలలో కూడా చాలా వరకు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు మరియు నష్టపోయారు. కావున మన జగిత్యాల జిల్లా ను కూడా ముంపు జిల్లా ప్రాంతంగా ప్రకటించి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



జువాడి కృష్ణారావు కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ ముహమ్మద్ నసీర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**చిగురుమామిడి జూలై 18 (ప్రజామంటలు):** బొమ్మనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిటిసి మీట్టపల్లి మల్లేశం హాజరు కావడం జరిగింది వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత విద్యలు అభ్యసించి ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు చాలా గొప్ప స్థానంలో ఉన్నారని తెలియజేస్తూ ప్రభుత్వం తరఫున మీకు సహాయ సహకారం ఉంటాయని వారు తెలియజేయడం జరిగింది. వారితో పాటు పాఠశాల కమిటీ చైర్మన్ గంప రమేష్ మాట్లాడుతూ... అందరు బాగా చదువుకొని మనకున్న ఆశయాలు లక్ష్యాలు నెరవేరాలని చెప్పడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ చట్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరులుగా క్రమశిక్షణతో పాటు విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని విద్యార్థులు సెల్ఫోన్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ప్రవర్తన తో పాటు జ్ఞానము ద్వారా ఉన్నత శిఖరాలను అధిగమించాలని ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కొరకు తమ వంతు కృషి తప్పనిసరిగా చేస్తామని చెప్పడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు భారతి, జ్యోత్స్న, గోవర్ధన్, శంకరమ్మ, శంకర్, ప్రతిమ, శ్రీనివాస్ లు విద్యార్థులు పాల్గొన్నారు.





## కళామతల్లి కి చేసిన సేవకు. జాతీయ మహానంది అవార్డు అందుకున్న తండ్రి, కొడుకు





**చిగురుమామిడి జూలై 18 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీరామోజు రాజ్ కుమార్ కు తెలుగు వెలుగు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దక్షిణ కాశీ వేములవాడ పట్టణంలో నిర్వహిస్తున్న జాతీయ మహానంది పురస్కారం కళామ్మ తల్లికి చేసిన సేవకు గుర్తుగా ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, వేములవాడ డిఎస్పి నాగేంద్రచారి, సంస్థ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ల చేతుల మీదుగా అందించారు. వారితోపాటు వారి తనయుడు శ్రీరామోజు మణికంఠ కూడా కళా రంగం నుండి మహానంది పురస్కారాన్ని అందించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ... తనకు ఇంతటి మహాత్భాగ్యాన్ని కలిగించిన సంస్థ నిర్వాహకులకు తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన గురువులకు తోటి కళాకారులకు తనకు ఎల్లవేళలా ప్రోత్సాహం ఇస్తున్న కుటుంబ సభ్యులకు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు

## కొడకండ్ల టీయూటీఎఫ్ మండల శాఖ కన్వీనర్ గా గోవర్ధన్ గౌడ్

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కొడకండ్ల తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం జిల్లాశాఖ అధ్యక్షులు బుర్ర రమేష్, కొడకండ్ల మండలశాఖ టీయూటీఎఫ్ కన్వీనర్ గా బస్వగాని గోవర్ధన్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ.... ఎన్నో యేళు ళ్ళగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసి యాజమాన్యాల వారీగా పదోన్నతులు, బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరిని ఇబ్బందులకు గురి చేస్తున్న వేతనం ప్రతి నెలా ఒకటో తారీఖును అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ భగవాన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు లకావత్ ఈర్య, మురళి, పొట్ట బత్తిని భాస్కర్, తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్, ముస్త్యాల కుమారస్వామి, భీమ, కొయ్యడ వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.



## మామిడి హరికృష్ణ కు డాక్టరేట్ ప్రకటించడం పట్ల అభినందనలు తెలిపిన గడ్డం సోమరాజు

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** రచయిత తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ డాక్టరేట్ ప్రకటించడం



పట్ల జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చిందు యక్షగాన సోమేశ్వర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు అభినందనలు తెలిపారు. సోమవారం జనగామలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నారు. తెలుగు సినిమాల్లో జానపద కథాంశాలు అద్యయనం అనే అంశంపై పిహెచ్డి పూర్తి చేయడం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వరంగల్ జానపద గిరిజన విజ్ఞాన పీఠం డాక్టరేట్ ప్రకటించడం కళామతల్లి తగ్గిన గౌరవంగా భావిస్తున్నమన్నారు. జానపద కళలు, కళాకారులను ఆదరించి ప్రోత్సహిస్తున్న హరికృష్ణ భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని గడ్డం సోమరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గడ్డం రఘుపతి, కోశాధికారి గడ్డం శ్రీపతి, ఉపాధ్యక్షులు గడ్డం ప్రజాపతి, కార్యవర్గ సభ్యులు జి. స్పందన, గడ్డం మరుద్వది, జి. భూలక్ష్మి, గడ్డం పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం లో నివాసముంటున్న వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** జిల్లా లింగాల ఘనపురం కళ్లెం



గ్రామంలో డబుల్ బెడ్ రూంలో నివాసముంటున్న వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని కేవిపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ శివలింగయ్య వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోటి దేవదానం, బొట్ల శేఖర్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత, జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, మేడ శోభ, షాడ యాదమ్మ, కాలనీవాసులు ఎండి హతియ సుల్తానా బేగం, టీ. లావణ్య, ఎం. అంజయ్య, సుజాత, టి. రాజు, ఉప్పలయ్య, ఐలయ్య, ముగ్గ పోచయ్య పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో జూలై 20 న విద్యా సంస్థల బంద్

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం చూపాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20 న విద్యాసంస్థల బంద్




కు పిలుపునిచ్చినట్లు ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. సోమవారం జనగామ జరిగిన విద్యార్థి సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షుడు సందీప్, పిడిఎస్యు. జిల్లా ఇంఛార్జి రాజేందర్, యాకు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గా ఎం.డి. అన్వర్



**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** ది జనగామ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం స్థానిక బసవరెడ్డి మిని ఫంక్షన్ హాల్‌లో సోమవారం సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్లు చందా హనుమంతరావు, అవధూత నర్సయ్య సమక్షంలో గౌరవాధ్యక్షులుగా మాజీ కౌన్సిలర్, ఎం.డి అన్వర్, అధ్యక్షులుగా గాడిపెల్లి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా భోగ కైలాసం, కోశాధికారిగా భోగ జయచందర్, ఉపాధ్యక్షులుగా మాదంశెట్టి వెంకటనారాయణ, ఆమంచ రవికుమార్, సహాయ కార్యదర్శులుగా కొడితాల చంద్రమోహన్ వంగ రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో పొలంలో నాట్లు వేస్తూ నిరుద్యోగ యువకుల నిరసన

**జనగామ జూలై 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో



పొలంలో నిరుద్యోగుల సోమవారం జనగామలో నాట్లు వేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగులు బాగుపడతారని ఆశించారని, ప్రతి ఒక్క విద్యార్థి యావత్ తెలంగాణ ప్రజానీకం ఉద్యమం చేసి సాధించుకున్నదని, రాష్ట్రం సాధించుకున్న నేటి వరకు ఉద్యోగావకాశాలు దొరకలేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు, గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, ఎం.డి. అబ్బాస్ కొండు ప్రవీణ్, పంపారు అజయ్, గుంటి సాయి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వ్యాధులకు గురి కాకుండా రుద్ర హెూమము, లక్ష్మీ గణపతి హెూమం

**గొల్లపల్లి జులై 18 (ప్రజామంటలు):** రంగధామునిపల్లి గ్రామంలో కురుస్తున్నటువంటి భారీవర్షాల కారణంగా ఏలాంటి వ్యాధులకు ప్రజలు



గురి కాకుండా గ్రామ అభివృద్ధి కోసం, పాడి పంటల అభివృద్ధికి గాను రంగధామునిపల్లి గ్రామంలో శ్రీ భక్తమార్కండేయ స్వామి దేవాలయం నందు ఆలయ అర్చకులు శ్రీ గుండి వినయ్ శర్మ వారి బృందంచే మార్కండేయ స్వాములవారికి రుద్రహెూమము, లక్ష్మీ గణపతి హెూమం పంచాశుక్త హెూమాలు పద్మశాలి సేవా సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కుల పెద్దలు, పద్మశాలి కుల భాంధవులు పాల్గొన్నారు.



**జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము సోమవారం జనగామ పట్టణంలో మేనేజర్ రాములు, శానిటరీ ఇన్స్పెక్టర్ మధు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బొట్ల రవీందర్, బిల్ కలెక్టర్లు బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేసి పరిశుభ్రత పాటించని, పాడైన ఆహారాన్ని నిల్వ ఉంచిన యజమానులకు, ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న షాపుల యజమానులకు జరిమానా విధించారు.**





# అంగరంగ వైభవంగా ఉజ్జయిని బోనాల జాతర

**లక్ష మంది భక్తుల రాక** | **పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలు**

**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆషాడమాస బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. దాదాపు లక్షమంది భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. మంత్రి తలసాని, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లు అమ్మవారికి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. రంగు, రంగుల తోరణాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకొన్నాయి. ఈ సందర్భంగా పోతరాజులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. శివసత్తుల పూనకాలతో భక్తి పారవశ్యం ఉప్పొంగింది. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ సంఖ్యలో పహారా కాశారు.

**ఈ సందర్భంగా సిటీకి చెందిన సీనియర్ మీడియా ఫొటోగ్రాఫర్ కొకొండ సాయిబాబా తన కెమెరాలో బంధించిన బోనాల జాతర చిత్రాలు ఇవీ.**







## ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

- భవిష్యవాణి: స్వర్ణలత
- అంబారీపై అమ్మవార్ల ఊరేగింపు

**సికింద్రాబాద్ జులై 18 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు రెండోరోజు సోమవారం కూడా



ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రంగం కార్యక్రమంలో భాగంగా స్వర్ణలత భవిష్యవాణి చెప్పారు. ఈసందర్భంగా అంబారీ పై అమ్మవారి ఊరేగింపును మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. పోతురాజుల నృత్యాలు,



మహిళల కోలాటం ప్రదర్శన, డప్పు చప్పుళ్ళతో అంబారీ ఊరేగింపు కు ముందుకు సాగారు. ఆలయ పరిసరాలు ఎంతో కోలాహలంగా భక్తులతో నిండిపోయాయి. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారము ఆశ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలి

### సీఐటీయూ డిమాండ్

**జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) అవార్డులను ప్రకారం ఆశ కార్యకర్తలకు గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని – సీఐటీయూ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ లతా వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి జి తిరుపతి నాయక్ మాట్లాడుతూ.... 2022 మే 22 మనదేశంలో పని చేస్తున్న పది లక్షల మంది ఆశలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ ) గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డులను అందించిందని అన్నారు. కరోనా సమయంలో ఆశలు ప్రజలకు అందించిన సేవలు అమోఘం అని పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతంలో ఆశల సేవలు వెలకట్టలేమని డబ్ల్యూ హెచ్ ఓ చెప్పింది అన్నారు. కానీ అదే సందర్భంలో భాషల నుండి రోజులు వారిగా పని చేసుకుంటున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం మా శ్రమను గుర్తించడం లేదని ఆశ వర్కర్ల ఆందోళన చెందుతున్నారు అని అన్నారు 2013 సం.లో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ చేసిన సిఫార్సుల ప్రకారం ఆశలకు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం, పెన్షన్స్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్టుగా తెలంగాణలో ఆశలకు రూ . 10,000/- వేతన ఇవ్వాలి ఈ లోపు



9750/- తగ్గించకుండా మొత్తం చలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్, ఇందూరి సులోచన సిఐటియు ఎం రాజలింగు సిఐటియు కో–కన్వీనర్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిపై అవగాహన సదస్సు

**తరిగొప్పుల జులై 18 (ప్రజామంటలు):** మిషన్ భగీరథ నీటిపై అవగాహన సదస్సు ఉప సర్పంచ్ ఎ. సుదాకర్ అధ్యక్షతన



నిర్వహించారు. ఈ సదస్సు మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామ పంచాయతీ లో మిషన్ భగీరథ నీరు, ఆర్ఓ ప్లాంట్ వాటర్ మరియు బోరు నీటి యొక్క లవణాలను ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మిషన్ భగీరథ నీటిలో లవణాలు సరిపోయే మోతాదులో ఉండడం వల్ల ఆరోగ్యానికి మంచివని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ల్యాబ్ టెక్నీషియన్ రాధిక, మిషన్ భగీరథ ఎఇ నాగరాజు, ఇరుమల్ల రాజయ్య, ప్రధానోపాధ్యాయులు ఆకుల రాజా నరేష్ కుమారు, ఎంగల్లి రంగయ్య, గ్రామ సిబ్బంది మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కొలిచాల రవీందర్

**జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):**42 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (యూనిట్ 1) ఎన్నికలు జరుగగా అధ్యక్షులుగా కొలిచాల రవీందర్ ఏకగ్రీవకంగా ఎనికైనట్లు ఎన్నికల అధికారులు భూమానందం, వెంకట్ రెడ్డిలు తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కార్యదర్శిగా ఆనంతుల వితలయ్య, కోశాధికారిగా ఈశ్వరయ్య, అసోసియట్ అధ్యక్షులుగా ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులుగా గంగాధర్, సత్యనారాయణ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కమలాకర్ రెడ్డి, మహిళా కార్యదర్శిగా గోవర్ధన నాగమ్మ, ప్రచార కార్యదర్శిగా



కమలాకర్ రావు లు ఎనికైనట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఎన్నికైన వారిని రిటైర్డ్ ఉద్యోగులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## పాలీసెట్ ప్రవేశాలకై ధృవపత్రాల పరిశీలన

**జగిత్యాల జూలై 18 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని ఎస్కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలీసెట్–2022 ప్రవేశాలకై ఈ నెల 20 వ తేది నుండి ధృవపత్రాల పరిశీలన జరగను0దని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.అశోక్ మరియు హెల్ప్ లైన్ సెంటర్ సమన్వయ కర్త బి. అశోక్ ఒక్క ప్రకటనలో తెలియ జెశారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులు




తమకు కేటాయించబడిన సమయంలో కళాశాలను సంప్రదించి ధృవ పత్రాల పరిశీలనకు హజారు కావాలని కోరారు. ఇ0దుకు గాను అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవ పత్రాలు వెంట తీసుకు రావాలని తెలియజేశారు. పోలి సెట్ హల్ టికెట్, ర్యా0క్ కార్డ్, ఎస్ఎస్సి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఈ డబ్ల్యూ ఎస్ , 6 నుండి 10వ తరగతుల వరకు స్టడీ సర్టిఫికేట్ లు వెంట తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకై 9705028850, 9848415835 నెంబర్లలో సంప్రదించగలరని ఒక ప్రకటనలో కోరారు.

## హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

**శంకర్‌పల్లి జూలై 18 (ప్రజామంటలు):** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండల పరిధిలో ఉన్న కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మూడే రవి నాయక్ తెలిపారు. రవి నాయక్ మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో కూడా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యకు సంబంధించిన అన్ని విధాలుగా సహాయం అందిస్తామని పిల్లలు బాగాచదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి పదో తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 6 నోటు పుస్తకాల చొప్పున అందించినందుకు ట్రస్ట్ వారికి స్కూలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ మూడే లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జ్యోతి, మాణిక్యం, రాజా, వరలక్ష్మి, అనుపమ, మొగులయ్య పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com